



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 9 మార్చి 2026 16 పేజీలు


# రైతుకు... భరోసా ఎప్పుడూ..?



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

యాసంగి సీజన్ ప్రారంభమై రైతులు పొలాల్లో బిజీగా ఉన్న ఈ సమయంలో పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధుల విడుదల మరింత ఆలస్యమవుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చులు పెరిగి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం త్వరగా అందాలని అన్నదాతలు ఆశిస్తున్నారు. అయితే శాటిలైట్ సర్వే ఆధారంగా నిజంగా పంటలు సాగు చేస్తున్న భూములను గుర్తించి వారికి మాత్రమే నిధులు ఇవ్వాలనే నిర్ణయం కారణంగా రైతు భరోసా నిధుల విడుదల వాయిదా పడే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఖర్చులు భరించాల్సి వస్తున్న రైతులు ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.తొలుత సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ, ప్రస్తుతం కొన్ని సాంకేతిక,ఆర్థిక కారణాల వల్ల నిధుల విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాలు సూచిస్తున్నాయి.



- ఎదురుచూపుల్లో అన్నదాతలు
- పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులు
- సాగు ఖర్చులు పెరిగి రైతులకు ఆర్థిక ఇబ్బందులు సాగుదారులకే
- భరోసా ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం
- రైతు భరోసా నిధుల విడుదలకు జాప్యం...
- శాటిలైట్ సర్వే తర్వాతే జమ చేసే యోచనలో ప్రభుత్వం
- ఇప్పటికే మొదలైన వ్యవసాయ పనులు

2లో

## మహిళల ప్రతిభ.. దేశ ప్రగతికి శక్తి..

- శక్తికి స్వరూపం మహిళలు..
- ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము
- వర్చువల్ గా తిలకించిన అడిషనల్ కలెక్టర్లు..

సూర్య కరీంనగర్ ప్రతినిధి (వివరాలు లోపలి పేజిల్లో)

## వైభవంగా ధర్మపురీశుల రథోత్సవం

- స్వామివారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

సూర్య ధర్మపురి: (వివరాలు లోపలి పేజిల్లో)

## చీకటిలో చిరునవ్వు...

- లక్షల కళ్లలో వెలుగు నింపిన లయన్స్ విజన్ కేర్

సూర్య - పెద్దపల్లి రూరల్

(వివరాలు లోపలి పేజిల్లో)

## హెచ్‌సీఏలో పైరవీలు, డబ్బుల సంస్కృతికి చెక్ పడాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్" క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. జిల్లా కలెక్టరేట్ సమీపంలోని త్రిద హోటల్‌లో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిభతో క్రీడల్లో రాణించే పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో (మిగతా 2లో)




## కన్నుల పండుగగా మల్లన్న బోనాల జాతర..

- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు..
- మల్లన్న నామస్మరణతో మారుమ్రోగిన పెద్దాపూర్..

సూర్య మెట్‌పల్లి:-

భక్తుల పాలిట కొంగుబంగారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండల పెద్దాపూర్ మల్లన్న బోనాల జాతర కన్నులపండువగా జరిగింది. లక్షలాది బోనాలతో భక్తులు తరలివచ్చి.. స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి యేటా హోలీ తర్వాత వచ్చే మొదటి ఆదివారం ఇక్కడ బోనాలు తీయడం ఈ ఆలయ ప్రత్యేకత.

2లో







# రైతుకు.. భరోసా ఎప్పుడూ..?

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**



**- శాటిలైట్ సర్వే కారణంగా జాప్యం**

ప్రభుత్వం ఈసారి రైతు భరోసా పథకాన్ని మరింత పారదర్శకంగా అమలు చేయాలని నిర్ణయించింది. గతంలో సాగుకు పనికిరాని భూములు, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, కమర్షియల్ ప్లాట్లకు కూడా పెట్టుబడి సాయం అందినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో కేవలం పంటలు సాగు చేస్తున్న భూములకు మాత్రమే రైతు భరోసా వర్తింపజే యాలని నిర్ణయించింది. దీనికోసం వ్యవసాయ శాఖ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి శాటిలైట్ ఆధారిత సర్వే నిర్వహిస్తోంది. శాటిలైట్ డేటా ఆధారంగా నిజంగా పంటలు సాగు చేస్తున్న భూములను గుర్తించి అర్హులైన రైతులకు మాత్రమే నిధులు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సర్వే నివేదిక పూర్తయ్యే వరకు రైతు భరోసా నిధుల విడుదలకు కొంత ఆలస్యం జరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

**- అర్హుల సంఖ్య తగ్గే అవకాశం**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు పథకం కింద ప్రతి ఏడాది రెండు దఫాల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని రైతు భరోసాగా మార్పు చేసి కొన్ని మార్పులు చేసింది. ముఖ్యంగా సాగు చేస్తున్న రైతులకే నిధులు ఇవ్వాలని నిర్ణయించింది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న అంచనాల ప్రకారం రాష్ట్రంలో సుమారు 65 లక్షల మంది రైతులు ఈ పథకానికి అర్హులయ్యే అవకాశం ఉంది. గతంలో కంటే లబ్ధిదారుల సంఖ్య కొంత తగ్గవచ్చని అధికారులు భావిస్తున్నారు.

**- ఎకరానికి రూ.6 వేల పెట్టుబడి సాయం**

ప్రభుత్వం ఈ పథకం కింద ఎకరానికి రూ.6,000 చొప్పున పెట్టుబడి సాయం అందించనుంది. యాసంగి సీజన్‌లో సుమారు కోటికి పైగా ఎకరాల భూమికి రైతు భరోసా వర్తించనుండగా, దీనికోసం దాదాపు రూ.9,000 కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది.

**- గత వానాకాలంలో భారీగా నిధుల పంపిణీ**

గత వానాకాలం సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 1.06 కోట్ల ఎకరాలకు, 69.40 లక్షల మంది రైతులకు కలిపి సుమారు రూ.8,744 కోట్ల పెట్టుబడి సాయం అందించింది. అయితే ఈసారి కేవలం సాగు చేసే రైతులకే నిధులు ఇవ్వడం వల్ల లబ్ధిదారుల సంఖ్య తగ్గే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

**- ఆర్థిక పరిస్థితులు కూడా ప్రభావం**

రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ఆర్థిక భారం కూడా రైతు భరోసా నిధుల విడుదల ఆలస్యానికి మరో కారణంగా భావిస్తున్నారు. భారీ మొత్తంలో నిధులు అవసరం కావడంతో ఆర్థిక శాఖ దశలవారీగా విడుదల చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**- రైతులకు సూచనలు**

వ్యవసాయ అధికారులు రైతులకు పంటల వివరాలు, భూమి రికార్డులు, బ్యాంకు ఖాతా వివరాలు సరిచూసుకోవాలని సూచిస్తున్నారు. శాటిలైట్ సర్వేలో పంట సాగు చేసిన భూములు నమోదు కావడం ద్వారా రైతు భరోసా నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. మొత్తంగా చూస్తే పారదర్శకంగా అర్హులైన రైతులకు మాత్రమే నిధులు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, శాటిలైట్ సర్వే పూర్తయ్యే వరకు రైతు భరోసా నిధుల విడుదలకు కొంత జాప్యం ఉండే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. రైతులు మాత్రం త్వరగా నిధులు జమ చేయాలని ప్రభుత్వం పై ఆశలు పెట్టుకున్నారు.

### ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేయాలి



యాసంగి సీజన్‌లో విత్తనాలు, ఎరువులు, మందులు కొనడానికి రైతులు అప్పులు చేయాల్సి వస్తోందని యువ మహేందర్ తెలిపారు. రైతు భరోసా నిధులు సమయానికి వస్తే పెట్టుబడి భారం కొంత తగ్గుతుందని చెప్పారు. ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేసి రైతులకు ఆర్థిక ఊరటనివ్వాలని కోరారు.

**- మహేందర్ ( యువ రైతు )**

### చిన్న, మధ్య తరహా రైతులకు ఇబ్బందులు



పంటల సాగుకు ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నాయని సంపత్ అన్నారు. రైతు భరోసా నిధులు ఆలస్యమవ్వడం వల్ల చిన్న, మధ్య తరహా రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం శాటిలైట్ సర్వే పూర్తిచేసి అర్హులైన రైతులకు వెంటనే నిధులు జమ చేయాలని ఆయన కోరారు.

**- చిందం సంపత్ రైతు**



## హెచ్‌సీఏలో పైరవీలు, డబ్బుల సంస్కృతికి చెక్ పడాలి

**(మొదటి పేజీ తరువాయి)**

పైరవీలు, డబ్బులు తీసుకుని ఎంపిక చేసే పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. ఈ విధానానికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రాబోయే దశాబ్ద కాలానికి "ఖేలో ఇండియా మిషన్" ప్రారంభించిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్రీడాకారుల ప్రతిభాభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు, కోఆర్డినేటర్లు గుజ్జ శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ డివిజన్ లో ఆదివారం జరిగిన పలు శు భకార్యాల్లో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంకు హాజరై వారికి అభినందనలు తెలిపారు. హుజురాబాద్ పట్టణం వెంకటసాయి గార్డెన్స్ లో నాయినేని సుధాకర్ రావు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హుజురాబాద్ పట్టణంలో రిపోర్టర్ పిల్లల సతీష్ కుమార్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలిపారు. దమ్మక్కపేటకు చెందిన గుడిపాటి రాజిరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్ తాళ్లపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కన్నుల పండుగగా మల్లన్న బోనాల జాతర..

**సూర్య మెట్‌పల్లి:-**

**- తెలంగాణలోనే అతి పెద్ద జాతర..**

సమ్మక్క సారక్క జాతర తర్వాత ఉత్తర తెలంగాణలోనే అతిపెద్దదైన పెద్దాపూర్ మల్లన్న బోనాల జాతర వైభవంగా జరిగింది. పెద్దాపూర్ లో కొలువైన మల్లన్న స్వామి బోనాల జాతరను గత 35 ఏళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.హోలీ పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజున మల్లన్న స్వామికి బోనాలు తీయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకలను శనివారం నుంచి సోమవారం(మార్చి 07 నుంచి 09) వరకు మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

**- కమనీయం.. బోనాల ప్రదక్షిణం...**

భక్తులు వేకువ జామున్నే ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు గొర్రెపిల్లాలను కానుకగా సమర్పించి కొత్త కుండలో బెల్లంతో బోనం వండి సుమారు లక్షకు పైగా బోనాలను మల్లన్న స్వామికి సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష బోనాలతో.. మహిళలంతా గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు కనువిందు కలిగించాయి. డప్పు చప్పుళ్లు, శివశక్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. శివశక్తుల పూనకాలను, పూనకం వచ్చిన పూజారిని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. బోనాల అనంతరం రథోత్సవ కార్యక్రమం నిర్వహించగా రథోత్సవాన్ని తొలగించేందుకు భక్తులు బారులు తీరారు.

**- పెరుగుతున్న రద్దీ...**

మల్లన్న బోనాల జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భారీగా తరలివచ్చిన జనంతో పెద్దాపూర్ గ్రామం కిటకిటలాడింది. ప్రతి సంవత్సరం స్వామి సన్నిధికి భక్తులు పెరుగుతున్నారే తప్ప తగ్గడం లేదని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.మల్లన్నను వేడుకుంటే కష్టాలు తీరుతాయనే నమ్మకంతోనే పెద్ద ఎత్తున తరలివస్తున్నారని పేర్కొన్నారు. రద్దీ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





**- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే, ప్రముఖులు...**

పెద్దాపూర్ మల్లన్న జాతరలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు, బీజేపీ నాయకులు డాక్టర్ రఘు మల్లన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కోరిన కోర్కెలు తీరుస్తూ అందరినీ చల్లంగా చూడాలని మల్లన్నను కోరుకున్నట్లు వారు తెలిపారు.



# మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలి

## - ఎస్సై సిరిసిల్ల అశోక్

**సూర్య,ఇల్లంతకుంట**

మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఎస్సై సిరిసిల్ల అశోక్, సర్పంచ్ మామిడి రాజులు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్‌లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హాజరై వారు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు అయినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఆకాశంలో, అవనిలో సగభాగమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను మహిళలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మొదలుకొని రాష్ట్రపతి వరకు నేడు



దేశంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. అందరూ రెండు చేతులతో పని చేస్తే నేడు మహిళలు ఆరు చేతులతో పనిచేస్తూ ఆదిపరాశక్తులుగా గుర్తింపు పొందారన్నారు. మహి ళలపై ప్రభుత్వాలకు నమ్మకం బాగా ఏర్పడడం వల్లనే ఎంత కావాలన్నా మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు క్రీడలలోను మహిళలు రాణిం చడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్న తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవడం వారి సహనానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. తొలుత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి,ఉపాధ్యాయినీలు సుమంగళి,శోభ, రేఖ,మహాలక్ష్మి,లావణ్య,సునంద,మౌనిక, కళ్యాణి, షమీమా,రేణుక,జలజ,శాంత,పద్మ,రేణుక,సునీత, స్వాతి,శ్రీనివాస్,సంతోష్,రమేష్,రాజు,తిరుపతి, రాజులతోపాటు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# వీడిన హత్య కేసు మిస్టరీ...

## - కేసు ఛేదనలో పోలీసుల చాకచక్యం - ముగ్గురు నిందితుల రిమాండ్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఇట్టేవల సిద్ధార్థ కాంపెక్స్‌లో జరిగిన హత్య కేసు మిస్టరీ వీడింది. మృతుడు భూక్య మోహన్ హత్య కేసును వేములవాడ పోలీసులు పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా మృతుడు మోహన్‌కు వేములవాడ అంజనీ నగర్‌కు చెందిన బైరి శారద ఏ కళ్యాణి (నర్స్)తో అక్రమ సంబంధం ఉన్నట్లు బయటపడింది. పోలీసుల వివరాల ప్రకారం, మోహన్ తరచూ శారదను డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పాటు, ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోలు, వీడియో



లను బయటపెడతానని బెదిరించేవాడు. ఈ నేపథ్యంలో శారద తన భర్త బైరి శేకర్‌తో కలిసి మోహన్‌ను హత్య చేయాలని పథకం రచించింది. ఈ పథకంలో గుండం రవి ఏ రవీందర్ కూడా సహకరించాడు.ఈ క్రమంలో మార్చి 4న శారద మోహన్‌ను వేములవాడలోని సిద్ధార్థ కాంప్లెక్స్‌కు పిలిపించింది. అక్కడికి వచ్చిన శేకర్, రవి కలిసి నైలాన్ తాడుతో ఉరివేసి మోహన్‌ను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి, తిప్పాపూర్ బస్ స్టాండ్ వద్ద నిందితులు బైరి శారద, బైరి శేకర్, గుండం రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన బైక్,నైలాన్ తాడు,చాకు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించిన వేములవాడ టౌన్ సీఐ వీర ప్రసాద్, ఎస్ఐలు రామ్మోహన్, ప్రేమానందం, పీసీలు ఇమ్రాన్, సల్మాన్, శ్రీనివాస్‌లను వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు అభినందించారు.

## యాదవ కౌన్సిలర్లకు ఘన సత్కారం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ యాదవ సంఘం ఆధ్వ ర్యంలో నూత నంగా ఎన్నికైన వేములవాడ మున్సిపల్ యాదవ కౌన్సిలర్లు సంఘ హనుమవ్వ, సంఘ స్వామి యాదవ్, మామిండ్ల అమర్శ లక్ష్మి రాజం యాదవ్, సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ అలుక వెంకన్న యాదవ్‌లకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబటి సంతోష్ యాదవ్ పాల్గొని కౌన్సిలర్‌లను సన్మానించారు. వేముల వాడ పట్టణ యాదవ సంఘం నాయకులు అంబటి చంద్రశేఖర్ యాదవ్, జక్కుల కొమురయ్య యాదవ్, చిల్లా వెంకన్న యాదవ్, చిల్లా సత్తయ్య యాదవ్, బోడుసు నర్సన్న యాదవ్, యేశ. వందన వేణు యాదవ్,ఎక్కలదేవి గణేష్ యాదవ్, బొజ్జ మల్లేశం యాదవ్, బోడుసు రవి యాదవ్, నలిగేటి లింగం యాదవ్, నలిగేటి శ్రీనివాస్ యాదవ్, అంబటి బాబురావు యాదవ్, అంబటి మహేష్ యాదవ్, పాపనవేణి నరేష్ యాదవ్, బండ మల్లేశం యాదవ్, బోనాల నవీన్ యాదవ్, భూమన్న యాదవ్, బోడుసు మహేష్ యాదవ్, కురిక్యాల శ్రీనివాస్ యాదవ్, గాధం వెంకన్న యాదవ్, సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీతంపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గంలోని మహిళా ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించి సత్కరించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

**- మున్నూరు కాపు సంఘ నాయకులు**

**సూర్య, బోయినపల్లి**



తమ పెళ్లిరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన సింగరి కేశవరెడ్డి తిరుమల, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్ రేణుక మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ మున్నూరుకాపు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటిన సింగరి కేశవరెడ్డి తిరుమల, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్ రేణుక ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పెళ్లిరోజు పురస్కరించుకొని గ్రీన్ ఇండియ ఛాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇలానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, వార్డ్ సభ్యులు బుర్ర రాజు, నాయకులు ఐలాపురం వెంకటరమణ, పొన్నం తిరుపతి, చేపూరి మహిపాల్, బొద్దు రమేష్, మూదం శ్రీనివాస్, కట్ట లింగయ్య, చిందం తిరుపతి, సింగరి మధు, ముధం కమలాకర్,చిందం శేషి, విలాసాగర్ వెంకటేష్,శివ,బుర్ర కనకయ్య, సింగరి నరేష్, రాజు, మనోహర్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్‌కు ఘన సన్మానం

**సూర్య, చందుర్తి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సిరి వెన్నెలను ఎస్సై రమేశ్ ఘనంగా సన్మానించారు.



## గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని తడగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఉపసర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం చేశారు–మహిళల సేవలు, సమాజంలో వారి పాత్రను గుర్తించి ఘనంగా శాల్వాతో సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళా సంఘ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మహిళా సంక్షేమం గురించి మహిళా సంఘాలు వారి హక్కులు, ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్యం కోసం పనిచేస్తాయి– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం వివిధ పథకాలు ప్రవేశపెడుతున్నాయి.

## ఘనంగా మహిళా దినోత్సవం

**సూర్య, తంగళ్లపల్లి**



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా దినోత్సవాన్ని గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పారిశుద్ధ్య మహిళా కార్మికులు, అంగన్వాడి ఆయాలు, టీచర్లు, ఆశా వర్కర్లను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర లక్ష్మీ రాజం మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళలు లేనిదే సమాజం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, వార్డు సభ్యులు రెడ్డి కీర్తన, గుంజ మల్లేశ్వరి, సద్ద రోజా, ఎగుమామిడి సరిత, అడ్డగట్ల స్రవంతి, కోడం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను ఎంపీడీవో రాద, సర్పంచ్ పులి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో రాధ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చందుర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి పులి సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే మహిళలకు గౌరవం పెరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల క్రాంతి కార్యదర్శి శ్రీనివాస్ అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,వివోలో గ్రామపంచాయతీ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ కానిస్టేబుల్‌కు సత్కారం

**సూర్య, బోయినపల్లి**




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బోయిన పల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీస్ కానిస్టేబుల్ పింకల్ యాదవ్‌ని ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో చూపుతున్న అంకిత భావం పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలను కొనియాడారు. అధికారులు మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో విశేషంగా రాణిస్తున్నారని, మహిళల భద్రత గౌరవం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో మహిళలను అణచివేసే రాజకీయాలు కొనసాగుతున్నాయి

**- అధికారం కోసం ఎమ్మెల్యే రాత్రికి రాత్రి పార్టీ మారారు - ప్రధాని మోడీని విమర్శించే అర్హత ఎమ్మెల్యేకు లేదు**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిప్రవీణ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాలలో మహిళలను అణచివేసే రాజకీయాలు కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ జగిత్యాల్ నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి సహకరించ లేదు అని ఎమ్మెల్యే అన్నారు. కానీ నియోజకవర్గ పరిధిలో గల రోల్లవాగు ప్రాజెక్ట్ గురించి ఎంపీ అరవింద్ కేంద్ర మంత్రిని లిఖితపూర్వకం అడగగా, దానికి కేంద్ర మంత్రి సంబంధిత లేఖ లో పరివేష్ 2.0 పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రపోసల్ పెట్టలేదు అని స్వయానా కేంద్రమంత్రి లిఖితపూర్వకంగా తెలిపారు అన్నారు.నగర్ వాన్ యోజనా కింద ఎంపీ జగిత్యాల నియోజకవర్గంకి 2కోట్లు శాంక్షన్ చూపించగా, మొదటి విడత 1.4 కోట్లు విడుదల అయ్యేయి, దానికి సంబంధిత ఖర్చు వివరాలు కేంద్రప్రభుత్వంకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేక పోవడం వల్ల మిగిలిన 60లక్షలు విడుదల చేయలేదు, అని కేంద్ర మంత్రి భూపేం దర్ జి లిఖిత పూర్వకంగా అందించడం జరిగింది అన్నారు. 1.4కోట్ల వివరాలు ఏవీ ప్రజలకు తెలపాలి అని ఎమ్మెల్యే ను. భోగ శ్రావణి డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి ఎన్ హెచ్ 61 ,63 కింద బ్రిడ్జిలు, అండర్పాస్‌లు ఎంపీ అరవింద్ నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించారు. ఎమ్మెల్యేకి ఈ విషయం కూడా తెలియదా అని ఎద్దేవ చేశారు. జగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్ ఎందుకు చేయలేకపోతున్నారు అని ప్రశ్నించారు. ప్రధానిని చదువుకోలేదు అని ఎమ్మెల్యే విమర్శించడం



ఏమిటీ. మోడీ పేరు ఉచ్చరించే అర్హత లేదు మీకు అన్నారు. కేంద్రియ విద్యాలయం వల్ల పట్టణ, గ్రామాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. సి బి ఎస్ ఈ నుంచి మన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది, దీనికి ఏమ్మెల్యే ఎందుకు అడ్డుపడుతున్నారు అని నిలదీశారు. 10 ఎకరాల స్థలం ఎందుకు ఇవ్వలేకపోతున్నారు.చలిగల్ లో కాకుండా మీ సొంత లాభం కోసం మీ గ్రామంలో ఏర్పాటు చేయాలని ఎందుకు అంటున్నారు అని ప్రశ్నించారు. మామిడి మార్కెట్‌కు 25ఎకరాల స్థలం ఇచ్చిన మీరు కేంద్ర విద్యాలయంకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి అన్నారు. మున్సిపల్ ఛైర్పర్సన్ గా నేను ఉన్నపుడు ఎవరితో మాట్లాడినా మీరు తట్టుకోలేకపోయారు. మీరు అభివృద్ధి గురించి అందరిని కలిసి పని చేస్తున్నా అని అన్నారు కదా అలాగే అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని వెళ్తేనే కదా నా మీద అక్కసు నేను ఎంపీ అరవింద్ తోనే కాదు ఏమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కూడా మంచిగా ఉండేదని ఎప్పుడు కూడా అందరితో కలిసి ఉంటా, మీకు ఎంపీ తో మాట్లాడితే కోపం ఎమ్మెల్సీ తో మాట్లాడితే కోపం, నిను ఎమ్మెల్యే చేసిన కవితతో మాట్లాడితే కోపం, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ తో మాట్లాడిన కోపం. ఆఫీసర్లతో మాట్లాడితే తటుకోవు అని అసహనం వ్యక్తం చేశారు. మిమ్మలిని రాజకీయాల్లోకి తీసుకువచ్చిన కవిత జైలు లో ఉంటే కనీసం కలవకుండా రాత్రి కి రాత్రి దొంగ లాగా వెళ్ళి పార్టీ మారింది మీరు కాదా, నా పదవికి రాజీనామా చేసినాక ఒక నేల తరువాత ఈటెల రాజేందర్, అరవింద్ నా ఇంటికి వచ్చి ఆడబిడకు అన్యాయం జరిగింది మీకు మేము తోడుగా ఉంటాం అని హామీ ఇచ్చి ఎంతోమంది బీజేపీ కార్యకర్తలు మీరు రండి మేము మీకు సపోర్ట్ చేస్తాం అని అన్నాక అధికార పార్టీ ని 2సంవత్సరాల పదవీకాలం వదులుకొని నేను పార్టీ మారాను అన్నారు.నీలాగా అధికారం కోసం ఒక పార్టీలో గెలిచి అర్ధరాత్రి ఇంకో పార్టీలోకి మారలేదు అన్నారు.ఎంపీ కి మీ గురించి తెలిసిన తర్వాత ఆయన ఉన్నది ఉన్నట్లుగా మాటాడారు. కేంద్రం నుండి 60 కోట్ల నిధులు ఎంపీ జగిత్యాలకు మంజూరు చేయించారు.ఎన్ని నిధులు కేంద్రం నుండి వచ్చినా ఎక్కడికి వెళ్తున్నాయి.. తెలవడం లేదు.మీ సొంత లాభాల కోసం కాంట్రాక్ట్ పనులు చేయిస్తున్నారు. మీ పనుల బిల్లుల కోసం వెళ్ళి మంత్రులను కలుస్తున్నారు ఫోటోలు పెట్టుకుంటున్నారు తప్ప ప్రజలకు నియోజకవర్గం కి ఏమి చేయట్లేదు అభివృద్ధి, సంక్షేమం ఎజెండా గా బీజేపీ ముందుకు వెళు ంది. ప్రజల ఆశీర్వాదం తో నేను ముందుకు వెళ్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ 5వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రీనివాస్, 42వ వార్డ్ కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, 45వ వార్డ్ కౌన్సిలర్ గట్టిపెల్లి మానస-జ్ఞానేశ్వర్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు, సిరికొండ రాజన్న,ఇట్యాల రాము,పవన్ సింగ్,రవితేజ, కాశెట్టి తిరుపతి, కదార్ల లావణ్య,సింగం పద్మ, మామిడాల కవిత, బద్దల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవదేవుని ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలి

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

దేవదేవుడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు తమ ప్రభుత్వంపై ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ లక్ష్మీ నర సింహ స్వామిని ప్రార్థించారు.ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే రథోత్సవ కార్యక్రమం ప్రతి యేటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దయతో పుష్కరాల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన



క్యాబినెట్ సబ్ కమిటీ లో తనకు అవకాశం ప్రభుత్వం కల్పించిం దని మంత్రి తెలి పారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం తరుపున పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మాజీ దేవాలయ చైర్మన్ సంగనపట్ల దినేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి అడ్లూరి

**సూర్య ఎండపల్లి**

మండలంలోని ఉండేడ గ్రామంలో ఆదివారం జరిగిన పోతూ సుధాకర్, వనిత ప్రథమ పుత్రిక దీపిక, నరేష్‌ల వివాహానికి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్, మద్దుల గోపాల్ రెడ్డి, ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఆవుల మమత తిరుపతి, ఉప సర్పంచ్ పోతు రవి,పలు గ్రామాల



సర్పంచులు, కందికట్ల అమృత రాజేష్, బాలసాని శారదా మల్లేశం, సింగిరెడ్డి లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గుండ సదానందం, చిలుక లింగయ్య, తుడిచెర్ల వినోద్, చొప్పదండి రాజయ్య, చిలుక రాజయ్య, ఆవుల మల్లేశం,పాత్రికేయ మిత్రులు నల్లాల కుమార్,బాలసాని శ్రావణ్ కుమార్, నాగ సముద్రాల శ్రీనివాస్,చిలుక సతీష్, బెత్తపు లక్ష్మీరాజం, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా అంతర్జాతీయ దినోత్సవం

**సూర్య మెట్‌పల్లి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షురాలు అయిటి సుశీల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సముచితంగా రాణిస్తున్న మరింత ముందుకు రావాలని అన్నారు. మండల విద్యాధికారి కొండా కనకతర మాట్లాడుతూ మహిళలు బహుళ రంగాలలో విశిష్టంగా రాణిస్తున్నప్పటికీ మరింత ఆదర్శవంతమైన పాత్ర సమాజంలో పోషించాలని తెలిపారు రిటైర్డ్ ఎంపీడీవో కేస్లా బాయి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందరూ ప్రోత్సహించేలా మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్,ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ వేముల శ్రీనివాస్, మండల అధ్యక్షులు యాదగిరి,కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో వీధి వీధులలో తడి పొడి చెత్త తొలగింపు

**- ప్రజలకు తడి పొడి చెత్త పై అవగాహన**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం లోని చిన్న మెట్టుపల్లి గ్రామంలో మూడో రోజు ప్రజా పాలనలో భాగంగా గ్రామంలోని వీధుల్లో ఇంటింటికి తిరిగి టాక్టర్లు తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి సేకరించి ప్రజలకు తడి పొడి చెత్తల విధి విధానాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండీ రహీం, పంచా యతీ కార్యదర్శి, అంగన్వాడి ఉపాధ్యాయినిలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి బిఆర్ఎస్ నేతల ఆర్థిక సాయం

**సూర్య వెల్గటూర్**

చేయి..చేయి కలుపుదాం నిరుపేద అమ్మాయి పెళ్లికి ఆర్థిక సాయం చేద్దామంటూ వెల్గటూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆదివారం నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి20 వేల ఐదు వందల రూపాయల నగదును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.మండల కేంద్రానికి చెందిన పుట్ట పాక రజిత తల్లిదండ్రులను కోల్పోయి నిరుపేద కుటుంబం కావడంతో పెళ్లి ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మండలానికి చెందిన పలువురు బిఆర్ ఎస్ నాయకులు ముందుకు వచ్చి తలా ఒక చేయి వేసి ఆడబిడ్డ పెళ్లికి రూ.20వేల ఐదు వందల నగదు ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగు తిరుపతి గౌడ్, పత్తిపాక వెంకటేష్, చల్లూరి రామచందర్ గౌడ్, జూపాక కుమార్, బట్టు రఘునాథ్, సుద్దాల శ్రీనివాస్, నోముల వెంకట్ రెడ్డి, బందెల నరసయ్య గౌడ్, గాలి పెల్లి మహేష్, కొప్పుల సురేష్, కొప్పుల విద్యాసాగర్, ఎర్రోళ్ల మహేష్, ధ్యావన పెల్లి శివరాజం, పల్లెర్ల సతీష్, మెరుగు అశోక్, గాజుల సుమన్, బందెల సతీష్, ఎర్రోళ్ల దర్శన్, గాజుల అనిల్,ఎనగందుల తిరుపతి, ఎనగందుల రవి, గుమ్ముల అజిత్, కస్తూరి రవి, మోత్కూరి శేఖర్, మూగల భాను, శివరాత్రి నరేష్, ఒల్లాల సతీష్, చెన్న చంద్రమౌళి, గుమ్ముల సంజీవ్, డోలీ దేవరావు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 9 మార్చి 2026



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ పర్యవేక్షించిన మేయర్ మహంకాళి స్వామి -చెత్త బయట పడవేస్తే రూ.500 జరిమాన**

**సూర్య-గోదావరిఖని**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ లో ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నందున అధికారులు, సిబ్బంది విధుల పట్ల అలసత్వం ప్రదర్శిం చకుండా పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. ఇళ్లలోని చెత్తను బయట పడవేయకుండా పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని ప్రజలకు సూచించారు. మెప్మా ఆర్‌పీలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు, పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అయినప్పటికీ చెత్తను బయట పడవేసే వారికి రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్స్‌లో



లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార వితరణ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి పాల్గొని స్వయంగా వడ్డించారు. అనంతరం భీముని పట్నం, ఆటోనగర్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన మురుగు నీటి కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను పరిశీలించారు. కాలువల్లో చెత్త పడవేసే వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి, జరిమానాతో పాటు నల్లా కనెక్షన్ తొలగించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మేడిపల్లి అన్నపూర్ణ కాలనీలో రోడ్డు వెడల్పు పనుల కారణంగా ఉన్న శిధిలాలను పరిశీలించారు. వాటిని వెంటనే తొలగించడంతో పాటు రోడ్డుమధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తదుపరి గౌతమి నగర్‌లోని డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్ట్ యార్డులను పరిశీలించారు. డంపర్ ప్లేసర్, కంపోస్ట్ తయారీ యంత్రాలు మరమ్మతులు లేక నిరుపయోగంగా ఉన్నాయని గుర్తించి వాటిని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని తెలిపారు. కంపోస్ట్ యార్డును పునరుద్ధరించి తడి చెత్తను రీసైక్లింగ్ చేసి మొక్కల పెంపకానికి ఉపయోగపడే ఎరువుగా తయారు చేసి రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న రెండవ డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేసి నగరంలో సేకరించే చెత్తలో 80 శాతం పైగా రీసైక్లింగ్ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంకా కార్యక్రమాల్లో పలువురు కార్పొరేటర్లు, నాయకులతో పాటు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, టీపీఎస్ నవీన్, ఏఈలు జమీల్, మీర్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, వార్డు అధికారులు, మెప్మా సీఓ శ్వేత, ఆర్‌పీలు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బిరుదు


**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గా బిరుదు రాధాకృష్ణ ఎన్నిక గాక ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పదవి బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే విజయరమణ రావు ను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధికి అందరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, మార్కెట్ కమిటీ చెర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత, మాజీ జెడ్పిటిసి ఊట్ల రమ వర ప్రసాద్, సాయిరి మహేందర్, కందునూరి ప్రకాష్, ముస్తాల రవీందర్ , శ్రీగిరి శ్రీనివాస్, ఐల రమేష్, కౌన్సిలర్లు, మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను
# ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు నిమ్మతి సంపత్ ప్రేమలత కుమార్తె మానస నగేష్ వివాహానికి, అలాగే అల్గం లింగయ్య కుమార్తె స్రవంతి రాంబాబు వివాహానికి నాయకులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ పాల్గొన్నారు. ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోలా విజయ్, సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, నూనెటి కృష్ణ, నిమ్మతి రవీందర్, మూగ రాజమల్లు తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**-మహిళలకు ఘనంగా సన్మానం -12 గ్రామాల సర్పంచులు**

**సూర్య ఎలిగేడు**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల్లో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణల్లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో మహిళలను శాలువాలతో సన్మానించి చేశారు. మహిళల త్యాగం, కృషి, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచులు మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభి వృద్ధికి కూడా కీలక శక్తిగా నిలుస్తారని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మహి ళలు మరింత ముందుకు రావడానికి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే నిజమైన మహిళా సాధికారత అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల హక్కులు, సమానత్వం, సాధికారతను ప్రోత్సహించడానికి నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సంవత్సరం "గివ్ టు గేన్" అనే అంశంతో మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "స్త్రీ లేకపోతే సృష్టి లేదు" అనే నినాదంతో మహిళల గొప్పతనాన్ని గుర్తించి వారికి గౌరవం తెలియజేశారు. మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని సర్పంచులు అన్నారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, సేవా కార్యక్రమాలు తదితర



రంగాల్లో మహిళలు ముందుకు రావడం సమాజానికి శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 12 గ్రామాల సర్పంచులు, ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకటరెడ్డి, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, బాపయ్య, రమాదేవి, కొమురయ్య, గంగ జాముని, సిద్ధ తిరుపతి, గోపు రజిత, రంగు లత, దుగ్యాల వాణి, రామిడి శైలజ, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాలు సభ్యులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి 99 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం

**-సర్పంచ్ కప్పల ప్రవీణ్**

**సూర్య ఎలిగేడు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో ఎలిగేడు గ్రామంలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను, వేరు చేయాల్సిన అవసరంపై గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు చెత్తను వేరు చేయడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఇంట్లో తడి చెత్తను ఒక వైపు, పొడి చెత్తను మరో వైపు వేరు చేసి పారవేయాలని సూచించారు. అలాగే గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో టీ షాపులు, హోటళ్లు, గృహాల్లో, వాడుతున్న ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, అందువల్ల ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.

# శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- ఎక్కడ స్త్రీలు గౌరవించ బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు**

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చందన తో పాటు సిబ్బంది రజిత, నరసమ్మలతోపాటు, ఇతర సిబ్బందిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ , స్థానిక సర్పంచ్ బంగారి రమేష్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ సమస్త సృష్టికి మహిళలే కారణమని, మహిళలు కుటుంబ బాధ్యతల నుండి నేడు అంతరిక్ష యానం వరకు అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. మహిళలు తల్లిగా, చెల్లిగా, కూతురుగా, భార్యగా అనేక రకాలుగా సేవలు అందిస్తున్నారని, ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారనీ అన్నారు. వీరి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమ మే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నా రామచంద్ర రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎనగంటి రవి, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల అభివృద్ధికి రూ. 1.10 కోట్లు, మైనారిటీల సంక్షేమానికి రూ. 70 లక్షల నిధులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ముత్తారం మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో మంత్రి చిత్రపటానికి పాలాభిషే కం చేసి హర్షం వ్యక్తం చేశారు. పల్లెల ప్రగతికి మంత్రి పెద్దపీట వేస్తున్నారని సర్పంచుల ఫోరం అధ్యక్షులు బియ్యని శివకుమార్, పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, సర్పంచులు పెగుడ తిరుమల కుమార్, చొప్పరి సంపత్, రాపల్లి రాజయ్య, కొట్టే అన్నపూర్ణ ఉపేందర్, మెశీగాని సమత తిరుపతి, గడ్డం రాజేశం పాల్గొన్నారు. ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, జక్కుల రమేష్, దాసరి చంద్రమౌళి, కుక్కల చంద్రమౌళి, మాజీ సర్పంచులు రాపల్లి రామన్న, తాటిపాముల వకుళారాణి శంకర్, అల్గం సంపత్, కేవీ చారి, చిందం సదానందం, నూనేటి కృష్ణ, రాజ్ మహమ్మద్, హుస్సేన్, అబ్బాస్, అజిత్, లక్కం రాజు, అనుము ప్రశాంత్, గుడి రాకేష్, కుక్కల లక్ష్మణ్, మేదరి నవీన్ పాల్గొన్నారు. మంత్రి సహకారంతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# మగాడి విజయం వెనుక స్త్రీ...

**- స్త్రీ శక్తి వెనుక పురుషుడు ఉండాల్సిందే - నాగదుర్గ**
**- రజనీ ఫెర్టిలిటీ సెంటర్‌లో నాగదుర్గచే లక్కీడ్రా**

**సూర్య, కరీంనగర్**

ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్లే, ప్రతి మహిళ శక్తి వెనుక పురుషుడి హస్తం తప్పనిసరి అని నాగదుర్గ అన్నారు. ఆదివారం స్థానిక రెనీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో రజని సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని, ఆడతామో అందాల ఆనంద పౌర సమాజ నిర్మాత అని తెప్పాల్సిన పని లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రతి ఏట ఒక ప్రత్యేక ఉచిత ఫర్టిలిటీ సేవలు పొందడానికి అర్హులైన 10 మందిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసుకొని లక్షల విలువైన ఆధునిక వైద్య సేవలను ఉచితంగా కల్పిస్తున్న రెనీ ఆసుపత్రి చైర్మన్ డా బంగారి స్వామి, డైరెక్టర్ డా రజనీ ప్రియదర్శిని దంపతులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాట, పాట కలగలిపి అమ్మ గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఉచిత సంతాన



సాఫల్య వైద్య సేవలు పొందే పది మందిని లక్కీ డిప్ ద్వారా 10 మందిని ఎంపిక చేసారు. డా. రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ తమ అత్త పేరిట ప్రతి ఏట 20 లక్షల విలువైన సంతాన సాఫల్య ఉచిత సేవలు అందించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. డా. బంగారి స్వామి మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చిన సమాజానికి ఎంతో రుణపడి ఉన్నామని, తమ ఆసుపత్రి ద్వారా ఏడాదికి 50 లక్షలకు పైగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని డా.రజనీ ప్రియదర్శిని అన్న, NRI అయిన పెద్దపల్లి రంజన్ మరియు మీనాలు అదనంగా ఇంకో ముగ్గురు జంటలకు ఉచితంగా IVF చికిత్సను అందించడానికి సుముఖత వ్యక్తం చేశారు. మరియు ఇంకొక జంటకు ప్రొఫెసర్ డా.బంగారి స్వామి ఉచితంగా IVF చికిత్సను అందించడానికి ముందుకు వచ్చారు. మొత్తం 14 మంది దంపతులకు ఉచిత IVF చికిత్స అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నాగదుర్గను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాయత్రి, మానుకోండూర్ మహిళా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలత, మహిళా కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, పెద్దపల్లి శ్రీలేఖ, సామాజిక సేవా ప్రతి నిధుకైన మీనా రంజన్, శ్రీమతి శ్యామలతో పాటు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రారెడ్డి చారి, జనరల్ ఫిజీషియన్ డా.నిఖిల్,లక్ష్మణ్, డా.లతీష్ రెడ్డి, నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని గంగారం గ్రామం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాలు మార్చి 5న భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం ప్రధాన ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివారం ఉదయం 9:37 గంటలకు స్వాతి నక్షత్రయుక్త మేషలగ్న పుష్కరాంశమున స్వామి వారి ఆలయ శిఖర, ధ్వజస్తంభ యంత్ర ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వ



హించారు. వేద పండితులు శేషం వెంకట రమణాచార్యులు, చెరుకుపల్లి నిఖిల్ ఆచార్యుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి. అనంతరం మహా కుంభాభిషేకం, దివ్య దర్శనం కనుల పండువగా సాగాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామానికి విచ్చేసిన భక్తులందరికి కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. భక్తులందరూ ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొని, సీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామని ఆలయ కమిటీ చైర్మన్ పింగిలి కోమల్ రెడ్డి, అర్చకులు అలోని సతీష్ శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలన్ని జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగుతున్నాయి.

# వీణవంక పెద్ద చెరువు నీటి విడుదలపై మత్స్యకారుల ఆందోళన

**- 300 కుటుంబాల జీవనోపాధికి ముప్పు**

**సూర్య, వీణవంక**

మండల కేంద్రమైన వీణవంకలోని పెద్ద చెరువు నుండి గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా, అవసరానికి మించి నీటిని బయటకు వదలడంతో మత్స్యకారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చెరువులో నీటి నిల్వలు వేగంగా తగ్గిపోతుండటంతో, చేపల పెంపకంపై ఆధారపడి బతుకుతున్న వందలాది కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఏర్పడింది. ఈ చెరువుపై ఆధారపడి సుమారు 300 మత్స్యకార కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. నీరు అకస్మాత్తుగా తగ్గిపోవడంతో చేపల పెంపకానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా గేట్లు ఎత్తడం, నీటిని వృధాగా బయటకు వదలడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని మత్స్యకారులు పేర్కొంటున్నారు. అధికారులు



వెంటనే స్పందించి నీటి వృధాను అరికట్టాలని, తమ ఉపాధిని కాపాడాలని వారు కోరుతున్నారు. ఈ సందర్భంగా వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు మాట్లాడుతూ... నీటి నిల్వలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోటం వెంకటేష్, సెక్రటరీ కుమారస్వామి, డైరెక్టర్లు చుక్కల రవీందర్, ఆది రెడ్డి, రవి, రాము, ఓదెలు సభ్యులు రాయిశెట్టి సంపత్, గుర్రం కొమురయ్య, రాయిశెట్టి సదానందం, రమేష్, మోహన్, సమ్మయ్య, శ్రీనివాస్, వెంకటే శ్వర్లు, మొగిలి, రాజయ్య, సాగర్, సుమారు 100 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**సూర్య, చొప్పదండి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ బిసి మహిళా సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్ అధ్యక్షతన, జాతీయ బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బూర్ల చిత్రలేఖ ఆధ్వర్యంలో చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశా లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్ష ప్యాడులను పంపిణీ చేశారు. అనంతరం వారు విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి ర్యాంకులు తెచ్చుకొని, స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థినులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని గాంధీ రోడ్డులో ఉన్న టిటిడి కళ్యాణ మండపంలో జీ తెలుగు ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక వేత్త నలుమాచు రాణి సమన్వయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీ తెలుగు బుల్లితెర తారలు గుండమ్మ కథ హేమలత, ఎన్నాళ్లో వేచిన హృదయం తన్వి, కల వారి కోడలు కనకమహాలక్ష్మి నికిత, భావన హాజరై పాటలు, నృత్యాలతో మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నలుమాచు రాణి మాట్లా డుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు రిటర్న్ గిఫ్టులు, పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వీణవంక మండల విద్యాశాఖ అధికారి సుద్దాల శోభారాణి, నలుమాచు రాణి, అల్లాడి రాధిక, ఎల్లంకి రజితలను బుల్లితెర తారలు శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది మహిళలు పాల్గొన్నారు. జీ తెలుగు సిబ్బంది రాజు, సతీష్, శ్రీనివాస్, సదాచారి, నలుమాచు చంద్ర శేఖర్ తదితరులు హాజరయ్యారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**- బీఆర్ఎస్వీ నాయకుడు చుక్క శ్రీనివాస్**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్‌లో బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లకు రూ.218 కోట్ల బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళిత మంత్రులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహ, బట్టి విక్రమార్క, వివేక్ ఈ విషయంపై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నగర అధ్యక్షుడు బొంకురి మోహన్, ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్, విక్రమ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



అంతర్జాతీయ మహి ళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ కరీంనగర్ నియో జకవర్గలో జనసేన నాయకులు కాసరాజు ఆధ్వర్యంలో జనసేన కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కరీంనగర్ జ్యోతి నగర్‌కి చెందిన వేముల కళావతి సభ్యత్వాన్ని స్వీకరించి ఆమె ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి మహిళ సభ్యత్వాలను చేసుకోవడం జరిగింది. అనంతరం వారికి జనసేన నాయకులు కాసరాజు పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాసరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కరీంనగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజా సమస్యలను తీర్చడానికి ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా కార్య దర్శి వాయిల రాజ్ కుమార్ తోపాటు జనసేన వీర మహిళలు వేముల కళావతి, నాగశ్రీ, మౌనిక, రమ్యశ్రీ, ప్రభావతి, సునీత, నీతు వర్మ, వరలక్ష్మి, సుజాతతో పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన... సమస్యల చెంతకే ఎమ్మెల్యే

## - అలుగునూరులో 'ప్రగతి ప్రణాళిక'

**సూర్య, తిమ్మాపూర్**



క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సత్వరం పరిష్కరించడమే 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' ప్రధాన ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వరకు గ్రావిటీ రోడ్ నిర్మాణ పనులకు, అలాగే ఎర్రం లక్ష్మారెడ్డి నివాసం నుంచి వాగు వరకు నిర్మించబోయే డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అల్గునూరు అభివృద్ధికి ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు వెచ్చించామని, త్వరలోనే ఇక్కడి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సానుకూల స్పందనపై స్పందిస్తూ.. గత శుక్రవారం ఆయన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే మట్టి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం అల్గునూరులో మెండే రాధ – పోచయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేయర్ వై. సునీల్ రావు (కొలగాని శ్రీనివాస్), కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ కాల్వ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సత్యంను కలిసిన ప్రజాప్రతినిధులు

**- రోడ్డు బస్సు సౌకర్యం కల్పించాలని పలు గ్రామాల ప్రజల వినతి**
**- అధికారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలు**

**సూర్య రామడుగు**



రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపల్లి మండల మండలం నుండి వయా రుద్రారం రంగసాయిపల్లె దత్తోజిపేట లక్ష్మీపూర్ గ్రామాల నుండి గుండి గ్రామం వరకు తారు రోడ్డు వేయాలని దీంతోపాటు ఆర్టీసీ బస్సును రెగ్యులర్ గా నడిపించాలని డిసిసి అధ్యక్షులుచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యందృష్టికి పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తీసుకువెళ్లి వినతిపత్రం సమర్పించారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే సత్యం పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఆర్టీసీ రెండవ డిపో మేనేజర్‌లకు ఫోన్ వెంటనే పనులు ప్రారంభించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ రుద్రారం రంగసాయిపల్లి దత్తూజిపేట రుద్రారం సర్పంచులు ద్యావ అనంతరెడ్డి గుడ్ల శేఖర్ బీమా యశోద ఈశ్వర్ గంట్లరవీందర్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఒంటరి మురళీకృష్ణారెడ్డి కట్ల వెంకటేశ్,బండారి పర్శారములు, పిట్టల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో ఘనంగా 'త్రింశత్ వైభవం' 30వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో "త్రింశత్ వైభవం" పేరుతో నిర్వహించిన 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. విద్యార్థులు భారతీయ సంస్కృతి ప్రతిబింబించే నృత్యాలు, శివతాండవం, సమ్మక్క–సారలమ్మ సాహసం, తెలంగాణ జానపద ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పూర్వ విద్యార్థులు కూడా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభ, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలను పెంపొందించడమే పారమిత లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పారమిత డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య, వీణవంక**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి కుమార్ గ్రామ మహిళాను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి కుమార్ మాట్లాడుతూ పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, రాజకీయాలలో సైతం మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సముచిత స్థానం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబం బాగుండాలన్న, అభివృద్ధి చెందాలన్నా మహిళలతోనే సాధ్యమవుతుందని, ఆదివారం మహిళలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరుస్తూ దీటుగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందికి ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు నరేష్, లక్ష్మారెడ్డి మరియు ఇతర సిబ్బంది మహిళా పోలీసులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా పోలీసులు రాత్రింబవళ్లు విధులు నిర్వర్తిస్తూ సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో విద్యార్థినులు, మహిళలు పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే మహిళా పోలీసులు పాఠశాలల్లో ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల ప్రమాదాలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మొబైల్ ఫోన్లలో అనవసర పోస్టులు చేయకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## జీఐఎస్ అసెట్ మ్యాపింగ్‌తో విద్యుత్ వ్యవస్థ పర్యవేక్షణ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సర్కిల్ పరిధిలో జీఐఎస్ అసెట్ మ్యాపింగ్ అండ్ ట్రాకింగ్ ప్రక్రియలో భాగంగా అన్ని 33 కేవీ లైన్లలోని 90 ఫీడర్ల పనులు పూర్తిచేసినట్లు సూపరిం టెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ తెలిపారు. అలాగే 11 కేవీ లైన్లలోని 317 ఫీడర్లకు యూనిక్ పోల్ నంబర్ పెయింటింగ్ చేపట్టినట్లు చెప్పారు. ఈ విధానం ద్వారా పోల్‌ల వారీగా పెట్రోలింగ్ నిర్వహించడం సులభమవుతుందని, విద్యుత్ అంతరాయాలు లేదా ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు తలెత్తినప్పుడు పోల్ నంబర్ ఆధారంగా వెంటనే లొకేషన్ గుర్తించి త్వరగా పరిష్కరించవచ్చని పేర్కొన్నా రు. జీఐఎస్ వ్యవస్థ ద్వారా రియల్ టైమ్ సమాచారం అందడంతో ఫీడర్ల పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతూ విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## శాంతిభద్రతల సారథులకు "సమున్నత గౌరవం"

**- ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు**

**సూర్య, తిమ్మాపూర్**




సమాజ రక్షణలో పురుషులతో సమానంగా మహిళా పోలీసులు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ఎస్సై సయ్యద్ అన్వర్ కొనియాడారు. ఆదివారం "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు మరియు హోమ్ గార్డులకు ఆయన ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అన్వర్ మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో మహిళా పోలీసులు సమాజానికి ఎంతో అవసరమని, శాంతిభద్రతల పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళా పోలీసులు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో వారు చూపుతున్న ధైర్యసాహసాలు, అంకితభావం అభినందనీయమని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళా సిబ్బందికి శాలువాలు కప్పి, పూలమాలలతో సగౌరవంగా సత్కరించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఉన్నతాధికారి తమను గుర్తించి ఇలా గౌరవించడం పట్ల మహిళా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్, కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య కరీంనగర్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని కరీంనగర్ 2 డిపో నందు జిల్లా స్థాయి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవటం జరిగింది. వక్తలు మాట్లాడుతూ... ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, అలాగే, సంస్థలో మహిళా ఉద్యోగుల సేవలు చాలా గొప్పవని, తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాకంగా చేపట్టిన, మహాలక్ష్మి స్కీమ్‌ను విజయవంతంగా అమలునపరచటంలో వారి పాత్ర అభినందనీయం అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ స్థాయిలోని మహిళా ఉద్యోగులను సత్కరించుకోవటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భూపతి రెడ్డి, Dy RMO:KR మల్లేశం, Dy. RMM:KR, శ్రీనివాస్ DM: KR–2, విజయ మాధురి, DM: KR–1,సూపర్వైజర్‌లు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ మహిళలకు సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేకుర్తి 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్, రచయిత్రి మరియు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత తోట నిర్మలరాణి, స్వప్న రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి, దుర్గం శేఖర్ సుబ్బులు, దుర్గం శ్యాంసుందర్, బోర్లకుంట రేవంత్, బండారి రమేష్, నడిపెల్లి శ్రీహరి, బి.శ్రీకాంత్, ఎం.నరేష్ పాల్గొన్నారు.

## నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ...

**- రెండు విడతల్లో శిక్షణ - ఎంపీఓ శ్రవణ్ కుమార్.**

**సూర్య రామడుగు**

గత జనవరి నెలలో నూతనంగా గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఎన్నికైన సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు గత వారం రోజుల క్రితం ముగిశాయి. నేటి నుండి రామడుగు మండలంఅన్ని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు రెండు విడతల్లో ఉంటాయని ఎంపీ ఓ శ్రవణ్ కుమార్ తెలిపారు. మొదటి విడత నేడు రామడుగు రైతు వేదికలో ప్రారంభమవుతాయని తెలిపారు. వార్డు సభ్యులందరూ హాజరై శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

# మహిళల ప్రతిభ.. దేశ ప్రగతికి శక్తి..

## - అన్ని రంగాల్లో ముందుండాలి - శక్తికి స్వరూపం మహిళలు..

## - ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము - వర్చువల్ గా తిలకించిన అడిషనల్ కలెక్టర్లు..



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు శక్తికి స్వరూపులని, వారు ఆకాశమే హద్దుగా భావిస్తూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ పిలుపునిచ్చారు. మహిళలు విద్య, విజ్ఞానం, సాంకేతికత, రాజకీయాలు, వ్యాపారం వంటి ప్రతి రంగంలో ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్ తదితర జిల్లా అధికారులు వర్చువల్‌గా వీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ మహిళ సాధికారత దేశ అభివృద్ధికి పునాది అని తెలిపారు. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి స్థాయిలో మహిళల పాత్ర అపారమని, మహిళలకు మరిన్ని విస్తృతంగా అవకాశాలు కల్పిస్తే దేశ ప్రగతి మరింత వేగంగా సాగుతుందని అన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, భద్రతకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామిక వేత్తలు, యువ మహిళలు స్టార్టప్‌లు ప్రారంభిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని రాష్ట్రపతి అభినందించారు. మహిళల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్‌లను మహిళా అధికారులు శాలువాలతో సత్కరించారు. వారు మహిళా అధికారులు సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, సీడబ్ల్యూసీ సభ్యురాలు రాధ, సీడీపీవోలు, సూపర్వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**- విద్యాశాఖ ఆధ్వర్యంలో..వేడుకలు..**

విద్యాశాఖ సమగ్ర శిక్షణ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కేక్ కట్ చేశారు. సీఆర్పీలు డీఈఓ కార్యాలయ సిబ్బందికి బహుమతులు అందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ను ఏడి మాధవి ఏసీజీఈ సంధ్యారాణి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మహిళల సాధికారత, వారి విధుల్లో భద్రత, ప్రోత్సాహం.. అన్ని రంగాల్లో మహిళలకు మద్దతు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా అధికారులు సిబ్బంది అన్ని రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా అంకితభావంగా పనిచేస్తున్న మహిళా సిబ్బందినీ అభినందించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు మిలుకూరి శ్రీనివాస్, కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు మహేందర్ పాల్గొన్నారు. మహిళా సిబ్బంది పాల్గొని మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

మహిళలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి సంతకం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంపై తొలి సంతకం చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో మణిదీప, వినాయక గ్రామ పరస్పర సహాయక పొదుపు, పరపతి సహకార సంఘం నూతన భవనాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరుల చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా మహిళా సంఘాలకి ఆర్టీసీ బస్సులు నడిపించుకునే అవకాశం కల్పించడంతోపాటు పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు



చేస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సంఘటితంగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. రాజారాం పల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి సహకరిస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గ్రామంలో మటన్ ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు మరిన్ని పథకాలను తీసుకురావడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలోని మహిళా సంఘాలకు సభ్యులకు స్వయం ఉపాధి కోసం అవకాశాలు కల్పించాలని గ్రామ సర్పంచి సంగ రమేష్ మంత్రి,ని కోరారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీవో కృపాకర్, డి ఆర్ డి ఓ రఘువరన్, ఆర్ ఐ అన్వేష్, ఏపీఎం తులసి మాత, ఏఎంసి గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్రనాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, రాజారాంపల్లి సర్పంచ్ సంఘ రమేష్, ఉపసర్పంచ్ మెరుగు జంపయ్య జానీ, పలు గ్రామాల,సర్పంచ్ లు కందికట్ల అమృత రాజేష్, జి రెడ్డి మహేందర్ రెడ్డి, బాలసాని శారద మల్లేశం, సింగిరెడ్డి లింగారెడ్డి, ఆవుల మమతా తిరుపతి, పడిదం లావణ్య మొగిలి, గాదం భాస్కర్, గొల్లపల్లి మల్లేశం, కౌడిపల్లి కొమరమ్మ శ్రీనివాస్, దర్శనాల నరేష్, బిడ్డల ప్రవీణ్, అలాగే కాంగ్రెస్ నాయకులు, ఎలేటి చంద్రారెడ్డి, రంగు తిరుపతి, సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్, చెన్న కుమారస్వామి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో డయాగ్నస్టిక్ ల్యాబ్‌లపై ఆకస్మిక తనిఖీలు

**సూర్య కరీంనగర్**

ప్రజారోగ్య రక్షణలో భాగంగా కరీంనగర్‌లోని పలు డయాగ్నస్టిక్ ల్యాబ్‌లపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో కొన్ని ల్యాబ్‌లలో




నిబంధనలకు విరుద్ధంగా లోపాలు ఉన్నట్లు గుర్తించారు. అర్హత కలిగిన పాథాలజిస్టుల పర్యవేక్షణ లేకుండానే రిపోర్టులు జారీ చేయడం, బీూదీూ అక్రెడిటేషన్ ఉందని తప్పుడు ప్రకటనలు చేయడం, అవసరమైన అనుమతులు లేకుండానే ల్యాబ్‌లు నిర్వహించడం వంటి అంశాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో Telangana Medical Council (TGMC) సంబంధిత ల్యాబ్‌లకు నోటీసులు జారీ చేసింది. ఉల్లంఘనల తీవ్రతను బట్టి Section-54 eT]jáTT Clinical Establishments Act ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీలను TGMC సభ్యుడు డా. బండారి రాజ్‌కుమార్ మరియు వారి బృందం నిర్వహించారు.

# హుజురాబాద్ ఏఎల్ఓ చందన సస్పెన్షన్

**సూర్య, హుజురాబాద్:**



విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్న ఆరోపణ మేరకు హుజురాబాద్ సహాయ కార్మిక అధికారి డి. చందన ను సస్పెండ్ చేస్తూ వరంగల్ జాయింట్ లేబర్ కమిషనర్ వినీత ఉత్తర్వులు జారీ చేశారు. హుజురాబాద్ సహాయ కార్మిక శాఖ అధికారిగా డి. చందన పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆమె తన విధులను సక్రమంగా నిర్వర్తించదని, కార్యాలయానికి సక్రమంగా హాజరుకాకుండా ఉంటుందన్న ఫిర్యాదులు మొదట్లో వచ్చాయి. తన కార్యాలయానికి వచ్చే కార్మికుల ఫైళ్లను చాలా కాలంగా పెండింగ్ లో పెట్టడం, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కార్యాలయం ఉండడం గురించి గతంలో "సూర్య" దినపత్రిక లో వార్త సైతం ప్రచురితమైంది. కార్మిక శాఖ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు పెరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. కార్మిక శాఖ అధికారి చందన పై పలు ఫిర్యాదులు రావడంతో కరీంనగర్ డిప్యూటి లేబర్ కమిషనర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్లు విచారణ జరిపారు. ఈ విచారణలో ఆమె కార్యాలయానికి హాజరు కాకపోవడం, కార్మికుల సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫైలు పెండింగ్ లో ఉంచడం, ఇలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి. కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ఆగడాలు పెరిగిపోయిన విషయం కూడా పలువురు కార్మికులు అధికారులకు వివరించారు. వారి నివేదిక ఆధారంగా వరంగల్ జాయింట్ లేబర్ కమిషనర్ వినీత చందనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చందన సస్పెన్షన్ పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాణ్యమైన విద్యా ప్రమాణాలకు నిదర్శనం సిద్ధార్థ విద్యాసంస్థలు

## - గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి అందిస్తున్న సేవలు హర్షనీయం

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య చొప్పదండి**




నాణ్యమైన విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా సిద్ధార్థ విద్యాసంస్థలు నిలుస్తున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. నాణ్యమైన ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన విద్యాసంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయని, ఆ కొన్నింటిలో సిద్ధార్థ విద్యాసంస్థలకు చోటు ఉందని అన్నారు, 30 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందించడం ఎంతో కష్టమైనప్పటికీ,విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్పర్సన్ వడ్లూరి సరిత -శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస- గంగయ్య గౌడ్,, సిద్దార్థ విద్యాసంస్థల డైరెక్టర్ దాసరి స్వప్న -శ్రీపాల్ రెడ్డి,, ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు,, విద్యార్థులు పాల్గొన్నారు..

# యువకుని ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ చెందిన సాయిని రిత్విక్ (17)ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం ఐటీఐ మొదటి సంవత్సరం చదువుతున్న మృతుడు బైక్ కొనియలేదని పురుగుల మందు తాగాడు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణిం చారని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# రామడుగులో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి.

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రానికి చెందిన జిట్టవేణి చంద్రయ్య 58 అనే వ్యక్తి ఈ నెల 6న ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. వెంటనే కుటుంబ సభ్యులు కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అందిస్తూ ఉండగా ఈనెల 7న మృతి చెందాడు. మద్యానికి బానిసై తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి కుమారుడు జిట్టవేణి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సింగరేణిలో బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి

**-దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-సింగరేణి సీఅండ్ఎండి ని కోరిన ఎమ్మెల్యే కూనంనేని**

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి పెంపుతో పాటు కార్మికుల సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కొత్తగూడెం శాసనసభ్యులు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కోరారు. ఈ మేరకు శనివారం కొత్తగూడెంలో సింగరేణి సీఅండ్ఎండీ పర్యటన సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో సీఅండ్ఎండి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ను కలిసి కార్మికుల సమస్యలను వివరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి భవిష్యత్ అభివృద్ధికి కొత్త కోల్ బ్లాకుల సాధనకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మికులకు స్వంత ఇల్లు కల్పించే పథకాన్ని అమలు



చేసి ప్రతి కార్మికుడికి రూ.30 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని సూచించారు. కార్మికులకు అందే పెర్క్స్‌పై ఆదాయ పన్నును యాజమాన్యమే చెల్లించాలని కోరారు. అనారోగ్య కారణాలతో మెడికల్ బోర్డు కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికులను సంవత్సరాలుగా పిలవకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఏసీబీ విచారణతో సంబంధం లేకుండా పాత విధానంలోనే మెడికల్ బోర్డు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మారుపేర్లతో ఉన్న ఉద్యోగుల డిపెండెంట్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను పెంచాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి, పరిసర గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెంట జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ ఉన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలో ని వెంకటాపూర్ గ్రామ ంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ గృహప్రవేశం ఆదివారం చేపట్టగా ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్య తరగతి ప్రజల కల సహకారం చేస్తు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజే యడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే మహిళా సాధికారత సాధ్యం

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య పెగడపల్లి**



కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాకనే మహిళా సాధికారత సాధ్యమైందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు.తెలంగాణాలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ మహిళలకు మహాలక్ష్మి గ్యారంటీ కింద నెలకు 2,500 రూపాయ ఉయని, పెళ్లి చేసుకునే యువతికి కళ్యాణలక్ష్మి పథకం కింద లక్ష రూపా యలతో పాటు తులం బంగారం అంటూ ప్రతి మహిళకు స్కూటీ అంటూ హామీలు ఇచ్చి ఆచరణలో విఫలం అయి మహిళలను మోసం చేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ గిరిజన ఆడబిడ్డను రాష్ట్రపతి కాకుండా అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయ్యాక కుల మత భేదం లేకుండా ఉజ్వల యోజన పథకం కింద అన్ని వర్గాల వారికి ఉచిత సిలిండర్ ఇచ్చిందని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి మహిళకు ఇల్లు మంజూరు చేసిందని ముస్లిం మతంలో మహిళలకు బహు భార్యత్వములో జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించిన నరేంద్ర మోదీ ట్రిపుల్ తలాక్ రద్దు చేసి దేశంలోని ప్రతి ముస్లిం ఆడపడుచుల కన్నీళ్లు తుడిచారని అన్నారు. యూపిఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ మిత్రపక్షాలే వ్యతిరేకించి బిల్లు పత్రాలను పార్లమెంట్ సాక్షిగా చించివేసిందని, నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళా బిల్లు పాస్ అయిందని రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును యూపిఏ ప్రభుత్వంలో స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి ఎందుకు తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ప్రశ్నించారు. మహిళలు నరేంద్రమోదీ నాయకత్వంలో ముందుకెళ్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాజంలో మహిళలు మహారాణుల్లా వెలుగొందాలి

**- సర్పంచ్ జీల రాకేష్**

**సూర్య పెగడపల్లి**

నేటి సమాజంలో పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ మహారాణుల్లాగా వెలుగొందాలని సర్పంచ్ జీల రాకేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మ్యాకవేంకయ్యపల్లి గ్రామ పంచాయతీలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జీల రాకేష్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, కుటుంబ పరిరక్షణలో, సామాజిక రంగాలలో స్త్రీల పాత్ర అపారమైనదని అన్నారు.మహిళల ప్రేమ, త్యాగం, సహనం, ప్రతిభ సమాజానికి మార్గదర్శకాలని అన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, గ్రామ పాలకవర్గ మహిళలను,గ్రామ స్థాయి అధికారులను శాలువా కప్పి సన్మానించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మహిళా దినోత్సవం సందర్భంగా - పీహెచ్‌డీ సాధించిన తిర్మలాపూర్ మహిళకు ఘన సన్మానం


**సూర్య కొడిమ్యాల**



మహిళా దినోత్సవం సందర్భంగా పీహెచ్‌డీ పట్టా సాధించిన తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శైలజను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ తైదల అంజయ్య మరియు గ్రామ పెద్దలు కలిసి ఆమెకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.సామాన్య గీత కార్మికుల కుటుంబంలో జన్మించిన నేరెళ్ల శైలజ ఎన్నో అడ్డంకులను అధిగమిస్తూ, పేదరికాన్ని జయిస్తూ విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ విద్యను కొనసాగించి, కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్రం విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాను సాధించడం గ్రామానికి గర్వకారణమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ప్రాథమిక విద్య నుంచి స్నాతకోత్సవ స్థాయి వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకుని అత్యున్నత విద్యను సాధించడం అభినందనీయమని తెలిపారు. స్త్రీలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, అవకాశాలు కల్పిస్తే ఉన్నత స్థానాలు అధిరోహించగలరని శైలజ నిరూపించారని కొనియాడారు.ఇలాగే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని గ్రామపంచాయతీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తైదల అంజయ్య, కార్యదర్శి నవీన్, నాయకులు మర్రిపెల్లి శంకర్, గంగుల మల్లేశం, తైదల లక్ష్మణ్, ధర్మపురి, సాయి, వినోద్, సత్యం, మహేష్, అంజయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ,నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు

**సూర్య సెంటినరీ కాలనీ**





రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వివిధ ప్రాంతాల్లో జరిగిన వివాహాలు, నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులకు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరగోని సురేష్- రమాదేవి(కల్వచర్ల), అమరగొండ శ్రీనివాస్-వసంత(రాంనగర్), రేగళ్ల తిరుమల(రత్నాపూర్), కొప్పుల నాగేశ్వరరావు-శ్రీవాణి(రత్నాపూర్), బుద్దార్తి శ్రీనివాస్-ఉమాదేవి(రత్నాపూర్), భాద్రపు శ్రీనివాస్-శకుంతల, (రత్నాపూర్), కేశవన మల్లేష్-తిరుమల (రత్నాపూర్) నూతన గృహప్రవేశ వేడుకలలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే క్రమంలో సిరిసిల్ల పట్టణంలో మంథని విద్యుత్ డీ.ఈ వెగ్గలం ప్రభాకర్ తమ్ముని వివాహ వేడుకలలో, కరీంనగర్‌లో జరిగిన పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య కుమారుని రిసెప్షన్ కార్యక్రమంలో, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ కుమారుడి వివాహ వేడుకల్లో, పెద్దపల్లి పట్టణంలో డాక్టర్ గుళ్ల రాజు -- తిరుమల కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ కొత్తగా వివాహ బంధంలో అడుగుపెట్టిన దంపతులు ఆనందంగా, ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి సర్పంచ్ చీటీ స్వరూప

**సూర్య కోరుట్ల రూరల్**



సంగెం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి చీటి స్వరూప వెంకట్రావ్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సభ ఏర్పాటు చేసుకొని మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని సర్పంచ్ అన్నారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలు వందశాతం తడి పొడి చెత్త సేకరణ ఇంటి నుండే జరపాలని పరిశుభ్రంగా స్వచ్ఛత పెంపొందించాలని గ్రామ కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్రావ్, అన్ని మహిళా సంఘాల సభ్యులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# నీటిని విరివిగా వినియోగించండి

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి**

**సూర్య ఎండపల్లి**



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సూరారం గ్రామ సర్పంచ్ కొడిపెల్లి కొమురమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జల్ మహోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి హాజరై జై మహోత్సవ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న నీటి సమస్యలు నీరు వృధా చేయకుండా,నీటిని అవసరానికి వాడుకోవాలని అలాగే సమస్యాత్మకమైన వాడల్లో నీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ గ్రామ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో గోడిసెలపేట్ గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ మిషన్ భగీరథ ఇంజనీర్ మురళీ కొంగల రాంరెడ్డి,ఎఎంసి చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి ,పంజా సాయి ,గర్వకుర్తి దిలీప్,గోవు రాకేష్,మొగిలి శేఖర్,చిలువేరి వెంకటేష్, బద్దపురి హరీష్ ,నాగభూషణం,లచ్చయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

# ‘ఖని’ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం

**-బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి -నగర మేయర్ మహంకాళి స్వామి -‘వీ లవ్ యు’ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**సూర్య-గోదావరిఖని:**

ప్రాణాంతక గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ తీసుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సూచించారు. ఆదివారం గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో రీజనల్ మెడికల్ ఆఫీసర్ కృపా భాయ్‌తో కలిసి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది మహిళలు గర్భాశయ క్యాన్సర్ బారిన పడుతున్న నేపథ్యంలో నివారణ చర్యలలో భాగంగా ప్రభుత్వం ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. బాలికల పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థినులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 14 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి బాలికకు వ్యాక్సిన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాళ్ సింగ్, స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు, వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ‘ఇంటర్నేషనల్ వీ లవ్ యు ఫౌండేషన్’ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 895వ వరల్డ్ వైడ్ బ్లడ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నగర మేయర్ మహంకాళి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న సామాజిక సేవలను కొనియాడారు. రక్తదాతలను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రతినిధి ప్రేమ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- 56 మంది విశిష్ట మహిళలకు సన్మానాలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ధర్మపురి సిడిపివో వాణిశ్రీ, బీసీ మహిళా జేఏ సి జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, న్యూట్రిషియన్ బద్ది పవిత్ర, విద్యావేత్త ఎం.ప్రణీత రెడ్డి, ఐ. సి. డి. ఎస్. సుప్రవైజర్ శైలజ,వయోవృద్ధ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ,ఏ. సి. డి. పి. వో. మౌనిక సామజిక సేవకురాలు బక్క శెట్టి లక్ష్మి, రజిత, శ్యామల, కాంతమ్మ, జమున , లత, నీలిమ, అంజలి,తధితర 56 మంది విశిష్ట మహిళలను మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డిల చేతుల మీదుగా శాలువాలతో, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరము అంతర్జాతీయ మహిళా దినోత్సవం నినాదం ఇంగ్లీష్ లో గివ్ టూ గేన్ అని, అంటే ఇస్తేనే సాధిస్తాం, పంచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అనే సందేశం అన్నారు. సమాజం లో మహిళల ందరూ మహా రాణుల్లాగా వెలుగొందుతూ తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకోవాలని కోరారు.మహిళా చట్టాలపై, వృద్ధుల సంరక్షణ చట్టంపై న్యాయవాది సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సఖీ సేవలపై సఖీ అడ్మినిస్ట్రేటర్ కే. లావణ్యలు వివరించారు.భరోసా చట్టం పై రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి, పచ్చధనం-పరిశుభ్రత పై రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, పొదుపు పై రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్, వ్యవసాయ మార్కెట్ అంశం పై రిటైర్డ్ మార్కెటింగ్ గ్రేడ్ వన్ సెక్రటరీ గౌరి శెట్టి విశ్వనాతం లు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్,ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావు, సంయుక్త కార్యదర్శి ఎం. డి. యాకూబ్,నాయిని సంజీవ రావు, ఉప్పుగళ్ళ మురళి, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బాల్, యాకూబ్ హుస్సేన్, ధర్మపురి అధ్యక్షులు గంగాధర్, బుగ్గారమ్ కార్యదర్శి దుబ్బేశం, పట్టణ మానాల కిషన్, కోరుట్ల అధ్యక్షులు ,పబ్బా శివా నందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, మల్యాల అధ్యక్షులు ముకుంద దేవా రెడ్డి, గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి రాయికల్ అధ్యక్షులు యేన్నమనేని వేణుగోపాల్ రావు,సీనియర్ సిటీజీన్స్ జిల్లా, డివిజన్, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి (HPV) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ప్రారంభించారు.ఈ వ్యాక్సిన్‌ను వచ్చే మూడు నెలల పాటు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి , సీహెచ్‌సీ మంథని, సుల్తానాబాద్ మరియు రామగుండం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతీ పనిదినం ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం 2 గంటల వరకు అందించనున్నారు. 14 సంవత్సరాల బాలికలు వయస్సు నిర్ధారణకు ఐడీ కార్డ్‌తో పాటు తల్లిదండ్రులతో రావాలని అధికా రులు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 7,602 మంది బాలికలకు ఈ టీకాను అందించనున్నట్లు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలకమని, బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్, డీసీహెచ్‌ఎస్ డా. శ్రీధర్ మాట్లాడుతూ హెచ్‌పివి వైరస్ గర్భాశయ క్యాన్స ర్‌కు ప్రధాన కారణమని, ఈ టీకా సురక్షితమైనదని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందికి ఈ వ్యాక్సిన్ ఇచ్చారని, ఎటువంటి తీవ్రమైన దుష్ప్రభావాలు లేవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోపెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నియర్ అలీ, కౌన్సిల ర్ స్వరూప, ప్రోగ్రాం అధికారులు డా. బి. కిరణ్ కుమార్, డా. బి శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి, స్థానిక ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

# యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పసిలేటి సదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీని ప్రకటించారు.గౌరవ జిల్లా అధ్యక్షులుగా బొడ్డుపల్లి రామ్మూర్తి, జిల్లా అధ్యక్షులుగా టాంక్ జై దేవ్ లడ్డు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోలి తిరుపతి, ఉపాధ్యక్షులుగా అడప మహేష్, వెన్నంపల్లి మల్లన్న, ప్రధాన కార్యదర్శిగా కంది సంపత్, కోశాధికారిగా పసిలేటి సదన్న, సంయుక్త కార్యదర్శులుగా ఆకుదారి వెంకటేష్, సలేంద్ర రాజయ్య, ప్రేమ్ సాగర్, గౌరవ సలహాదా రుగా ఈర్ల రామన్న, ప్రచార కార్యదర్శిగా వడ్నాల తిరుపతి, మరియు కమిటీ సభ్యులుగా రంగు నాగ నిఖిల్, ముత్యాల తిరుపతి, గుర్రాల సంతోష్ నియామకమయ్యారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి సాగర్ రోడ్డులోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మంజులతో పాటు మహిళా ఉపాధ్యాయులతో కేక్ కట్ చేయించి, శాలువాలతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జిల్లాలోని యూట్యూబర్ల సంక్షేమం కోసం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ మిషన్ 100

**- మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు - మహిళా ఉద్యోగులకు సన్మానం**

**సూర్య ముత్తారం**





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘హెల్త్ మిషన్ 100’లో భాగంగా, మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు నేతృత్వంలో ఆరోగ్య పరీక్షలు జరిగాయి. 52 మంది మహిళలకు సుమారు 30 రకాల రక్త పరీక్షలు నిర్వహించి, నమూనాలను విశ్లేషణ కోసం పెద్దపల్లి టీ-హబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మెరుగైన ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దొంతిరెడ్డి లలిత రెడ్డి, సూపర్వైజర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ రవీందర్, స్టాఫ్ నర్స్ నరసమ్మ, మహిళా ఆరోగ్య కార్యకర్త స్రవంతి, ఆశా కార్యకర్తలు స్వప్న, సంధ్య పాల్గొన్నారు.

# మార్కెట్ స్థలాల రక్షణకు గొర్రెల కాపరుల సన్నద్ధం

**-ఈ నెల 10న చర్చా వేదికను విజయవంతం చేయండి**

**-సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెలు, మేకల మార్కెట్ యార్డ్‌లో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మన ‘మార్కెట్ స్థలాలు – మనమే కాపాడుకుందాం’ అనే నినాదంతో జరగనున్న ఈ కార్యక్రమ వివరాలను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మార్కెట్ స్థలాల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా సాగే ఈ చర్చా వేదికకు జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, సంఘం ప్రతినిధులు మరియు గొర్రెల కాపరులు భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ అమూల్యమైన సూచనలు మరియు అభిప్రాయాలను పంచుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# ఆల్ ఇండియా సివిల్ ర్యాంకర్ కు ఘనంగా సన్మానం

**సూర్య జగిత్యాల**



యూపీఎస్సీ సివిల్స్ లో ఆల్ ఇండియా 748 ర్యాంకు సాధించిన పూదరి రాహుల్ ను ఆదివారము జగిత్యాల లోని ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవా సదన్ అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం శివశంకర్ మాట్లాడుతూ గురువులకు కీర్తి తెచ్చిపెట్టింది శిష్యుల వలనేనని, గురువు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచకపోవచ్చు కానీ, ప్రతిభావంతులైన శిష్యులను తయారు చేయగలరని అన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన జగిత్యాల జిల్లా రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన పూదరి గంగ లక్ష్మి మల్లేశం ల కుమారుడు రాహుల్ కష్టానికి తగ్గట్లుగా ఫలితం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూరజ్ శంకర్, కాలగిరి బాపురెడ్డి, ఎలిమిలి సత్తయ్య, కస్తూరి రాధా కిషన్, బాలకృష్ణ, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మంటలు ఆర్పడానికి ప్రయత్నాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి ఖిల్లా గుట్టలలో మంటలు ఆర్పడానికి అటవీశాఖ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో చెత్త, చెదారం అంటుకొని మంటలు లేచాయి. దీంతో అటవీ శాఖ అధికారుల ఆదేశాలతో మంటలు వ్యాపిస్తున్న ప్రాంతంలో చెత్త, చెదారాన్ని తొలగిస్తున్నారు.

# ప్రగతి ప్రణాళిక ఖచ్చితంగా అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఎంపీఓ మూల సమ్మిరెడ్డి అన్నారు. ఆదివారం రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీఓ మూల సమ్మిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీరు, పన్నుల వసూలు, గ్రామ అభివృద్ధి పనుల పురోగతి వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. "ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో పేర్కొన్న లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎంపీఓ మూల సమ్మిరెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీలు, మార్కెట్లు, హాస్టళ్లు, బస్ స్టాండ్ల, ఇతర ప్రభుత్వ సంస్థల శుభ్రత ఇళ్ల వద్ద 100 శాతం తడి, పొడి వేరు చేయబడిన చెత్త / వ్యర్థాల సేకరణ పై ప్రచారం, కంపోస్ట్ పెడ్ల నిర్వహణ మరియు పేరుకుపోయిన చెత్త తొలగింపు & డిఆర్ సిసిలతో జిపి లను మ్యాపింగ్



చేయడం,పేరుకుపోయిన ఘన వ్యర్థాలను పారవేయడం, ఈ-వ్యర్థాల సేకరణకు ప్రత్యేక డ్రైవ్ మరియు వాటిని సరైన పద్ధతిలో డిస్పోస్ చేయడం, ప్రకృతి వనాలలో సౌకర్యాల నిర్వహణ, రోడ్ల శుభ్రపరచడం, అన్ని మురుగు కాలువల్లో అడ్డంగా ఉన్న పదార్థాలను తొలగించడం, గ్రామ పంచాయతీలోని అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ మరియు సున్నం చల్లడం (క్రిమిసంహారక చర్యలు), మురుగు కాలువల చివరలో ఇంకుడు గుంతలను గ్రౌండింగ్ చేయడం, అన్ని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయడం మరియు క్లోరినేషన్ చేయడం,నిరుపయోగంగా ఉన్న బావులు మరియు బోరు బావులను మూసివేయడం, బల్క్ వేస్ట్ జనరేటర్లలో (షాపులు, మాంసం / చేపల విక్రేతలు, ఫంక్షన్ హాల్ యజమానులు) సమావేశం, గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసేవారు, దుకాణదారులు, మాంసం మరియు చేపలు అమ్మువారు, ఫంక్షన్ హాల్ యజమానులు, ఇతర వారితో సమావేశం ఏర్పాటు చేయాలనీ, గ్రామ పంచాయతీల ఆస్తులు మరియు కార్యాలయాల నిర్వహణ, ప్రతి శుక్రవారమును డ్రై డే గా ఆచరించడం, చెరువులు మరియు కుంటలను శుభ్రపరచడం, అన్నీ గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ చేయడం, నర్సరీలలో తయారీ పనులు, వీది కుక్కల సర్వే, టీకాలు మరియు జంతు జనన నియంత్రణ చర్యలు, పారిశుద్య కార్మికులకు సన్మానం, పిపిఈ కిట్ల పంపిణీ, పారిశుధ్య కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పనిలో పారదర్శకత మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అలాగే గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## చైర్మన్ మల్లన్నకు బ్రాహ్మణ సంక్షేమ సంఘం సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్నను పెద్దపల్లి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పట్టణంలోని బ్రాహ్మణ సంక్షేమ సంఘం భవనానికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వేద మంత్రాలతో ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు బ్రాహ్మణ సంఘం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేయడంతో పాటు సంక్షేమ సంఘ భవనానికి ఇంటి నంబర్ కేటాయించాలని చైర్మన్ మల్లన్నను కోరారు. దీనిపై స్పందించిన మల్లన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట కిషన్ రావు, కార్యదర్శి ప్రభాకర్‌రావు, కోశాధికారి నరసింహారావు, వెంకటేశ్వర శర్మ, లక్ష్మణరావు, లక్ష్మణ మూర్తి, ఈశ్వర ప్రసాద్, పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజక్కపల్లి, మొక్కట్రావుపే గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ లు దోరిశెట్టి మల్లేశం, కూసలక్ష్మణ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ మహిళా కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి, ఆశ వర్కర్లు, వైద్యురాలు,మహిళా సంఘాల వివోలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.మహిళలే సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు మర్రి పోచయ్య, తరాల మమత,పంచాయతీ కార్యదర్శలు కవిత,స్రవంతి, దోరిశెట్టి లక్ష్మీ, కొల్లూరి మమత,మేకల కనకమ్మ,జగడం భవాని,మేకల దేవా,తరాల రజిత,మేకల ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం తోనే పేద ప్రజల కల సాకారం

### -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలోనే పేద ప్రజల కల సాకారమవుతోందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి లో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్ర మంలో ఆదివారం పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలని నెరవేరుస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, డైరెక్టర్ సాసాల మల్లారెడ్డి,నాయిని ప్రభాకర్ రెడ్డి,సాగర్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - మహిళలను సన్మానించిన సర్పంచ్

### - మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కోరుటపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు మహిళలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరిని పాలకవర్గ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అంగన్వాడీ ఆశ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ప్రణవ్

**సూర్య, ఇల్లందకుంట**





ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పేదోడి సొంతింటి కలను నిజం చేసే దిశగా రేవంత్ సర్కార్ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించడం వల్ల నిరుపేదలు తమ సొంత ఇంటి కలను నిజం చేసుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. మొదటి లిస్టులో కొందరికి లబ్ధి చేరగా ఏప్రిల్ లో రెండవ లిస్టు ద్వారా మరికొందరికి లబ్ధి చేకూరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కతట్ల లక్ష్మీ రవీందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మహిళా సోదరిమణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల లేనిదే సృష్టి లేదని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్పర్సన్ ముస్కాన్ నాజ్ నాయర్, మహిళా కౌన్సిలర్లు, మహిళా నాయకులు మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ జోన్-1 క్వార్టర్ లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో వారి పాత్రపై చర్చించుకున్నారు. మహిళలు విద్య, ఉద్యోగం, సామాజిక సేవా రంగాల్లో సాధించిన విజయాలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు. ఈ వేడుకలు సెంటినరీ కాలనీలో మహిళల ఐక్యతను, ఉత్సాహాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో జి.రమ్య, రమ, కరుణ, శ్యామల, లలిత, పూజ, లత, భాగ్య, అమ్ములు, వినోద్, అక్షర, సంధ్య, సంకీర్తన, అనూష, పాల్గొన్నారు .

## ఐటీఐ మైదానంలో ఘనంగా మహిళా దినోత్సవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఐటీఐ మైదానంలో ఐటీఐ ధాత్రి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను మహిళా వాకర్స్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు సహకారంతో ఐటీఐ మైదానంలో వాకర్స్ కోసం మరిన్ని కనీస సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మైదానంలో పారిశుద్ధ్యం, వీధి దీపాల సమస్యలను మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వాకర్స్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం మహిళా సోదరీమణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధాత్రి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజనులు ఐక్యంగా ముందుకు సాగాలి

**- మానాల కిషన్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో లకు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మానాల కిషన్ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శ ల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆది వారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారిమనులందరికి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్త నాడు న్యాయ శాఖ మంత్రిగా ఉండి మహిళలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కావాలని బిల్లు ప్రతిపాదిస్తే చట్టం రూపం దాల్చకుండా చేసిన సందర్భంగా తన



పదవీకే రాజీనామా చేసిన గొప్ప మహనీయుడు అని పేర్కొన్నారు. మహిళలకు పని గంటలు, రక్షణలు, వేతనాల్లో అంతరాలు మహనీయుని కృషితోనే తగ్గాయని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతు రాచరికం, బ్రిటిష్ పాలనలో బహుజనుల దుర్భార జీవితాలు, అంతిలేని అఘాతాలను స్వాతంత్ర భారతంలో తొలగించాలని అంబేద్కర్ రాజ్యాంగంను అత్యున్నత అత్యుత్తమ మార్గదర్శక విషయాలు పొందుపర్చి వెలుగులు నింపారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడి ఖ్యాతిని ఎవరు ఆపలేరని గుర్తుచేసారు. కానీ రాజ్యాంగం అమల్లోకి వచ్చినాక ఆధిపత్య కులాలు చట్టములోని లొసుగుల తయారీ నుంచి అమలులో లొసుగులు చూపుతూ బహుజనులను అణచివేయడం వాటి కుల అహంకారాన్ని చూపుతుందని విమర్శించారు. బహుజనులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోనీ కేసుల పాలు కావద్దని కోరారు. జగిత్యాల జిల్లాలో అలాంటి ఘటనల్లో పెద్దమనుసు చేసుకొని చర్చించి పరిష్కరించుకొందామని అన్నారు. తప్పు తెలిసి తెలవక జరిగిన బహుజనులు కలిసి సమస్య పరిష్కరించాలని అభిప్రాయపడ్డారు. ఐక్యంగా బలం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించి అంబేద్కర్ భావజాలన్నీ విస్తృత పరుస్తున్న నల్ల శ్యామ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హరి అశోక్ కుమార్,తక్కళ్ళ దేవయ్య, ఆనంతుల కాంతారావు, నకుమల్ల రాజు,కండ్లపల్లి రాజు, చిట్యాల నారాయణ, వానరాసి తిరుమలయ్య, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, దుర్గం మోహన్, దాసరి లచ్చయ్య, దాసరి ప్రవీణ్, బంద్ర శ్రీనివాస్,ముద్దమల్ల ఆనంద్ ప్రవీణ్ కుమార్, దుమాల గంగాధర్, కంటె అంజయ్య , సంకె మహేష్, గంగం జలజ , బక్కశెట్టి లక్ష్మి, క్యాస జైపాల్ రెడ్డి , తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-సుందరగిరిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఆదివారం మహిళా దినోత్సవంను పురస్కరించుకొని సుందరగిరి గ్రామపంచాయతీలో సర్పంచ్ జంగా శిరీష రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు అందరితో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కందిపప్పు రెడ్డి సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, సీ.ఏ లు,మహిళ సంఘ అధ్యక్ష,కార్యదర్శులను,మహిళ వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి మహిళా అని కీర్తించారు. నేటి కాలంలో మహిళలు విద్య,వైద్యం,రాజకీయాలు,క్రీడలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారు. ఒక మహిళ చదువుకున్న విద్యా వంతురాలు అయితే కుటుంబం మొత్తం కూడా ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. అందుకే మహిళలకు సమాన హక్కులు,గౌరవం, అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించిన సిఐ

**సూర్య బీర్పూర్**

జగిత్యాల రూరల్ సిఐ దామెర సుధాకర్ బీర్పూర్ మండలంలోని పలు పుష్కర ఘాట్ల ను సందర్శించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ తరపున చేయవలసిన పలు ఏర్పాట్ల కోసం పరిశీలన చేశారు. పార్కింగ్, ఔట్పోస్ట్, చెక్ పోస్టు, కంట్రోల్ రూం, సిబ్బంది కి కావాల్సిన సౌకర్యాలు ఇతర సౌకర్యాల కోసం స్థల పరిశీలన చేశారు. జగిత్యాల రూరల్ సి ఐ తో పాటు బీర్పూర్ ఎస్ ఐ రాజు ఇతర సిబ్బంది తదితర గ్రామస్థులు ఉన్నారు



## విద్యార్థుల భవిష్యత్తును దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులే

**-మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇషా స్కూల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం నేర్పి విద్యతో పాటు వినయం నేర్పి సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రామ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పాఠశాలలో కూడా అదే పంథా కొనసాగించాలని వారన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు స్వీటీ అనూప్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని బ్రెస్ట్ క్యాన్సర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారి సతీమణి రాధిక డాక్టర్ సాయి ప్రణీత మున్సిపల్ కౌన్సిలర్ అరవ లక్ష్మి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళా అసోసియేషన్ అధ్యక్షురాలు జమున నిర్వహణ కమిటీ సభ్యులు చందన విద్య పద్మ శ్రీదేవి అనుజ ప్రశాంతి మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ వెంకట్

**సూర్య, వీణవంక**



ఇటీవల అనారోగ్యంతో మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన హెడ్ మాస్టర్ గంగాడి లింగారెడ్డి మరణించారు. వారి కుటుంబాన్ని, మనవడు కాంగ్రెస్ యువ నాయకుడు అనిల్ లను ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వెంకట్ వెంట మండల నాయకులు గంగాడి రాజిరెడ్డి, శీలం సురేందర్ రెడ్డి, పత్తి వేణుగోపాల్ రెడ్డి, వంగల కొండల్ రెడ్డి, ఉయ్యాల సంపత్ తదితరులు ఉన్నారు.

## ఆడీఆర్సీసీ సెంటర్ను సందర్శించిన చైర్మన్, కమిషనర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన డీఆర్సీసీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్)ను ఆదివారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, కౌన్సిలర్లు సందర్శించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇళ్ల నుండి వచ్చే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. డీఆర్సీసీ సెంటర్లో ప్లాస్టిక్ చెత్తను వేరు చేసి, తడి చెత్తను వర్మీ కంపోస్ట్ ఎరువుగా తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పెద్దపల్లిని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, నదీమ్, నల్లాల పద్మ సురేష్, మున్సిపల్ మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా రక్త దానం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి కి చెందిన సోషల్ యాక్టి విస్ట్, లయన్ క్లబ్ ఆఫ్ చొప్పదండి, గొల్లపల్లి నరేష్ హైదరాబాదు కేర్ ఆసుపత్రి లో ఉన్న వ్యక్తికి, గుండె సర్జరీకి బి నెగటివ్ రక్తం కావాలని నరేష్ కి సమాచారం ఇవ్వగ హైదరా బాద్ వెళ్లి రక్త దానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా 41 వ సారి రక్త దానం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, అలాగే మహిళా లోకానికి తనవంతుగా ఇస్తున్న ఒక గౌరవం అని నరేష్ అన్నారు. అత్యవసర సమయంలో ఎప్పుడూ ముందు ఉంటూ రక్త దానం చేస్తూ ఇతరులను రక్తం ఇవ్వడానికి మోటి వేట్ చేస్తూ ఉంటానని తాను అన్నారు.. అలాగే అత్యవసర సమయంలో ఎవరికైనా రక్తం కావాలంటే దాతలు ముందుకు రావాలనిఆయన అన్నారు.. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు,, ప్రభుత్వ అధికారులు ఆయనను అభినందించారు.

## సమాజంలో మహిళలు" లేనిదే "మనుగడ"లేదు

**- మహిళా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సుంకే రవిశంకర్**

**సూర్య రామడుగు**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరి ంచుకొని రామడుగు మండలం తిరుమలా పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహిళా పారిశుద్ధ కార్మికులను ఆశ అంగన్వాడి మహిళా వార్డు సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఈ సందర్భంగా సుంకే రవిశంకర్ మాట్లాడుతూ మహిళలు లేనిది మనుగడ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డికి పరామర్శ

**జగిత్యాల ప్రతినిధి**

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జులా రామకృష్ణ రెడ్డి ని జగిత్యాల బీజేపీ నాయకులు ఆదివారం పరామర్శించారు. గుజ్జుల రామకృష్ణ రెడ్డికి ఇటీవల శస్త్రచికిత్స జరగడంతో వారిని కరీంనగర్ లో ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బిజెపి సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి, ఏసీఎస్ రాజు, కందుకూరి రవి బాబు, సిపెల్లి రవీందర్, బెజ్జంకి లక్ష్మన్ తదితరులు పరామర్శించారు.

# చీకటిలో చిరునవ్వు...

## - లక్షల కళ్లలో వెలుగు నింపిన లయన్స్ విజన్ కేర్




**సూర్య - పెద్దపల్లి రూరల్**

పేదరికం, నిర్లక్ష్యం, వృద్ధాప్యం కలిసి చీకటిగా మారిన అనేక జీవితాల్లో వెలుగులు నింపుతూ లయన్స్ క్లబ్ విజన్ కేర్ నిజమైన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. కన్నబిడ్డలే పట్టించుకోని పరిస్థితుల్లో చూపు మందగించి నిత్యజీవితానికి ఇబ్బందులు పడుతున్న పేద వృద్ధుల జీవితాల్లో ఆశాకిరణంగా మారింది. ఈ సేవా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన 16 మంది నేత్ర వైద్య సహాయకులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తొలి తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేసిన



అనుభవంతో ఈ మహత్తర సేవలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పరిధిలో శస్త్రచికిత్సలు నిలిచిపోవడంతో బాధితుల ఆవేదన చూసి "ఎలాగైనా చూపు ఇవ్వాలి" అనే సంకల్పంతో ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు లక్షలాది మందికి జీవన వెలుగులు పంచుతోంది. 2021లో నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులుగా, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ సహకారంతో సంస్థ స్థాపించబడింది. క్లబ్ ఏర్పాటు నుంచి విస్తరణ వరకు కట్కూరి సత్యనారాయణ కీలక పాత్ర పోషించారు. సేవే లక్ష్యంగా,లాభాపేక్ష లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ విశేష సేవలు అందిస్తున్నారు.

**- అందించిన సేవలు -- అంకెల్లో అద్భుతం...**

- 2,38,758 మందికి ఉచిత కంటి పరీక్షలు..
- 35,637 మందికి విజయవంతమైన ఉచిత శస్త్రచికిత్సలు
- 84,927 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ

శస్త్రచికిత్సలకు వచ్చే బాధితులతో పాటు సహాయకులకు ఉచిత రవాణా,భోజన వసతి కల్పిస్తూ,ఆపరేషన్ అనంతరం నెలరోజుల మందులు,కంటి అద్దాలు అందించడం విశేషం. డిస్ట్రిక్ట్ బ్లైండ్‌నెస్ కంట్రోల్ సొసైటీ (ఐదీజూ) ద్వారా ప్రభుత్వం కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఆసుపత్రికి రూ.2000 చెల్లించినా,ఆ పరిమిత మొత్తంలోనే పూర్తి సంరక్షణ అందిస్తూ దాతల సహకారంతో సేవలను విస్తరించడం అభినందనీయం. రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ చిదుర సురేష్, కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు ఆసుపత్రి నేత్రవైద్య విభాగాధిపతి డా.వెల్దండి రఘు, బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రి కట్కూరి సత్యనారాయణ, హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయి. ఈ సేవలను చల్మెడ కళాశాల సన్మానించడం విశేషం.

**- వారాంత సేవా కేంద్రాలు**

ప్రతిరోజూ మంథనిలో నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కంటిలో శుక్లాలు ఉన్నవారికి ఉచిత పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి మంగళవారం పరకాలలో దామ లావణ్య, ప్రతి బుధవారం కోరుట్లలో ముబీన్, ఖానాపూర్‌లో బోగ సాయి నిఖిల్, ప్రతి గురువారం పెద్దపల్లిలో అబ్దుల్ వాసే, ప్రతి శుక్రవారం లక్షెట్టిపేటలో సయ్యద్ ఇలియాస్,ప్రతి శనివారం కాటారంలో బుద్ధార్తి సతీష్ కుమార్,ఆసిఫాబాద్ లో ఆకుల మల్లేష్,ప్రతి ఆదివారం కొత్తపల్లి హవేలి లో మాదర్ ఖాన్,బెల్లంపల్లి లో అలీం,జన్నారంలో అయేషా ఫర్వీన్,ఓదెల లో లగిశెట్టి వంశీ,భూపాలపల్లి లో అయిలి మారుతి నిర్వహిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలు,అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు,దాతల సహకారంతో కంటి అద్దాల పంపిణీ చేస్తూ పేదల పాలిట ఆశాకిరణంగా నిలుస్తున్నారు. చూపు కోల్పోయిన జీవితాలకు వెలుగు నింపుతున్న ఈ మహత్తర సేవలు... నిజంగా మానవత్వానికి అద్దం పడుతున్నాయనే చెప్పాలి!



### పేదలకు నూతన ఆశాకిరణం...

**- నేత్రవైద్య నిపుణులు డా.వెల్దండి రఘు (నేత్రవైద్య విభాగాధిపతి చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్**



)ఉచిత కంటి శస్త్రచికిత్సలు పేదల జీవితాల్లో వెలుగు నింపే సేవా కార్యక్రమమని నేత్రవైద్య నిపుణులు డా. వెల్దండి రఘు తెలిపారు. ఆధునిక ఫాకో పద్ధతిలో కోత--కుట్టు లేకుండా సురక్షితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని, రోగులు త్వరగా కోలుకుని సాధారణ జీవితానికి చేరుకుంటారని చెప్పారు.శస్త్రచికిత్సకు ముందు పూర్తి పరీక్షలు నిర్వహించి, రవాణా, భోజనం, మందులు అన్నీ ఉచితంగా అందిస్తున్నామని ఆయన వెల్లడించారు."కంటి చూపు తిరిగి పొందినప్పుడు రోగుల ముఖాల్లో కనిపించే ఆనందమే మా సేవకు అసలు ఫలితమని పేర్కొన్నారు.

### "సైట్ ఫస్ట్" నినాదంతో అంధత్వ నిర్మూలనకు కట్టుబడి ఉన్నాం...

**- పూదరి దత్తాగౌడ్**



(లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నేత్రవైద్య సహాయకులు)

అంధత్వాన్ని తగ్గించడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఇచ్చిన "సైట్ ఫస్ట్" నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ను 2021లో స్థాపించామని నేత్రవైద్య సహాయకులు,వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ తెలిపారు.నెలకు సగటున 260 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ పేదల కళ్లలో వెలుగు నింపుతున్నా మని తెలిపారు. రోగులకు ఉచిత రవాణా,భోజన వసతులు కల్పిస్తూ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సేవలు అందిస్తున్నామని వివరించారు.అంధత్వ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం,నివారించదగిన అంధత్వాన్ని తగ్గించడం, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన కంటి సంరక్షణ అందుబాటులో ఉండేలా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

### కంటి చూపు తగ్గి ఇబ్బందిపడ్డాను...

**- ఆసంపల్లి లక్ష్మీ**



కొంతకాలంగా కంటి శుక్లాల వల్ల స్పష్టంగా కనిపించక చాలా ఇబ్బంది పడ్డాను. పని చేసుకోవడం కూడా కష్టమైంది. ఉచిత కంటి శిబిరంలో పరీక్షలు చేసి శస్త్రచికిత్స చేయించారు. ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. రవాణా, భోజనం, మందులు అన్నీ ఉచితంగా ఇచ్చారు. మా లాంటి పేదలకు ఇది దేవుడి వరంలాంటిది" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

### నొప్పి లెకుండా ఉచితంగా కంటి ఆపరేషన్ చేశారు..

**- నామాల రాజమ్మ**



ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో శస్త్రచికిత్స చేయించుకోవడం వాయిదా పడుతూ వచ్చింది. శిబిరం ద్వారా గుర్తించి ఆధునిక పద్ధతిలో ఉచితంగా ఆపరేషన్ చేశారు. ఎలాంటి నొప్పి లేకుండా త్వరగా కోలుకున్నాను. మళ్లీ నా దైనందిన పనులు చేసుకోగలుగుతున్నాను. ఈ సేవలు మరింత మందికి అందాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (జ్ఞన భారతి) కార్యాలయం ప్రారంభం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలో గల ఎబివిపి 6 జిల్లాలకు సంబంధించిన కార్యాలయం పునః ప్రారంభం చెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా ఎబివిపి జాతీయ అధ్యక్షులు రఘు రాజ్ తివారి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, =ూ ప్రాంత కార్యవహ్ కాచం రమేష్ తదితరులు హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం త్రిదా బ్యాంకెట్ హాల్ లో ఆత్మీయ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి జాతీయ అధ్యక్షులు రఘు రాజ్ తివారి మాట్లాడుతూ ఎంతో మంది కార్యకర్తల సొంత ఇల్లుగా భావించి పూర్వకార్యకర్తలు ఇక్కడికి వచ్చారు. కార్యాలయం అంటే కార్యాన్ని నడిపించేది కేవలం పూర్తిసమయ కార్యకర్తలకు, కొద్దిమంది కి మాత్రమే కాదు వారికోసం కార్యకర్తల ఇళ్లు ఉన్నాయి.లయబద్ధంగా కార్యాన్ని నడిపించడానికి ఆలయం ప్రాంతంలో ఒకప్పుడు కార్యాలయాలు లేవు ఆ తర్వాత ఒకే రూమ్ రెంట్ తీసుకుంటే 5 మంది ఉండేలా ఉండేవి,రాజ్యాలు ప్రజల హృదయాలతో నిర్మాణం అవుతాయి భవనాలు అంతస్తులతో కాదు .ఏబీవీపీ ఎంతో కష్టపడి తానంతట తానుగా ఎబివిపి ఎదిగింది.మీగౌరిజీ లాంటి వాళ్ళు అనేక మంది చాలా ఇబ్బంది/ కష్ట పడ్డారు. అనేక దాడులను ఒకవైపు ప్రభుత్వం దహన కాండ ,జితేందర్ రెడ్డి శవయాత్రలో పాల్గొన్న ప్రజ శేషాద్రి బూడిదను అందరిపై చల్లారు.చలో కాశ్మీర్, =ాజు×ూ,1982 నక్సలైట్ల కు వ్యతిరేకంగా ర్యాలీ హైదరాబాద్ 1975 ఎమర్జెన్సీ గోవిందన్ జీ లాంటి ఏబీవీపీ కార్యకర్త ల కారణంగా జయప్రకాష్ ఎమర్జెన్సీ లో పాల్గొన్నారు. 77 సం.లు అయినా ఏబీవీపీ తన మౌళిక సిద్ధాంతాని మరవకుండా ఒకటిలా ఉంది .ఒకనాడు ఒక సంఘర్షణ ఇప్పుడు బయట ఆకర్షణలు ఉన్నప్పటికీ అనేక మంది ట్ష గా పని చేస్తున్నారు. మన మూలాలు మర్చిపోకుండా మన లక్ష్యం వైపు పయనించాలి



మూలం మర్చిపోయినప్పుడు సంఘటన ఉనికి కే ప్రమాదం నంబర్ 1 కావొచ్చు...కానీ సమస్త సమాజాన్ని వెంట తీసుకొని వెళ్ళాలి.ఒక కాలేజ్ లో జెండా పెట్టడం కాదు ప్రతీ విద్యార్థి గుండెలో జెండాని ఎగరేయాలి.అమ్మాయి లపై అగత్యాలు జరుగుతున్నాయి మత్తు పదార్థాలు కాలేజ్ క్యాంపస్ లో వస్తున్నాయి .... పాశ్చ్యత సంస్కృతి ని దూరం చేసేలా కార్యక్రమాలకు నిలయం కార్యాలయం కావాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రావుల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు పూర్వ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్" లో ఘనంగా "పోచమ్మ బోనాలు" ..

## - మూడు రోజులపాటు ఉత్సవాలు.

## - మంగళవారం ఎల్లమ్మ పట్నాలు..

**సూర్య రామడుగు**

రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం దళిత, గౌడ, నేతకాని, కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎల్లమ్మ పట్నాలను వేసి మొక్కులు చెల్లించుకుంటామని గౌడ సంఘం అధ్యక్షులు మేడి లచ్చయ్య గౌడ్ తెలిపారు. కాగా లక్ష్మీపూర్ గ్రామంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల భాగంగా దళిత, గౌడ, నేతకాని కులస్తులు ప్రతి ఒక్క ఇంటి నుండి మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకొని గ్రామంలో ఊరేగింపుగా బైండ్ల వారి జమిడికే చప్పులతో పాటలు పాడుతూ మహిళలు నృత్యాలు చేస్తూ పోచమ్మ ఆలయం వరకు వెళ్లి మొక్కులు చెల్లించారు. మంగళవారం ఎల్లమ్మ పట్నాలను ఘనంగా నిర్వహించనున్నామని గౌడ సంఘం అధ్యక్షులు మేడి లచ్చయ్య గౌడ్ తెలిపారు.



# మహిళా సాధికారతతోనే అభివృద్ధి

## - న్యాయమూర్తి పద్మ సాయిశ్రీ

**సూర్య, హుజురాబాద్**

జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని హుజురాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయిశ్రీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం హుజురాబాద్ పట్టణంలో పోలీస్ శాఖ, ఆర్టీసీ, మున్సిపల్ కార్యాలయం, టాప్ర ఆధ్వర్యంలో, పిరమిడ్ స్పిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళామణులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి పద్మ సాయిశ్రీ మాట్లాడుతూ... నాటి కాలంలో మహిళలను అబలలుగా భావించేవారని కానీ నేటి యుగంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సబలలుగా మారారని అన్నారు. నేటి తరంలో మహిళలు రాష్ట్రపతిగా, గవర్నర్‌గా, టీచరుగా, డాక్టర్‌గా, శాస్త్రవేత్తగా, రాజకీయ నాయకురాలిగా ఎదిగారని అన్నారు. మహిళ ఒక కుటుంబంలో తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, అనేక పాత్రల్లో ఒదిగిపోతూ ఆ కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వీణ ప్రణతి మాట్లాడుతూ... మహిళలు తమ కృషితో సమాజంలో ఎంతో ఎత్తుకు ఎదిగారని అన్నారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ.... కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం అని, ఆమె మూలంగానే ఆ కుటుంబం ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలు సమాజంలో కొన్ని రకాలైన వివక్షతలకు గురవుతున్నారని, పోలీస్ శాఖ మహిళలకు అండగా షి టీములను ఏర్పాటు చేసిందని అన్నారు. మహిళలకు ఎక్కడ



హక్కులకు భంగం వాటిల్లిన వెంటనే చట్ట ప్రకారం రక్షణ పొందే పరిస్థితి ఉందన్నారు. మైనర్లపై ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చిన వారి హక్కులకు భంగం వాటిల్లిన ఫోక్సో చట్టం ఉందని వివరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు, డాక్టర్ స్వరూప రాణి, చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, ఏడిఏ సునీత, ఎంపిడిఓ తూర్పాటి సునీత, జమ్మికుంట ఎంపిడిఓ పద్మావతి, ఎస్ఐ స్వాతితో పాటు ప్రజా ప్రతినిధులను మహిళా ప్రముఖులను సన్మానించారు. అలాగే పిల్లలు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**- ఆర్టీసీ డిపోలో...**

హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా కండక్టర్ విజయను డిఎం రవీంద్రనాథ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య, ఎస్.బి.ఐ సారయ్య, పలువురు మహిళా ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

**- మున్సిపల్ కార్యాలయంలో....**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సొల్లు సునీత, బండ వెన్నెల, మేకల స్వరూప, సందమల్ల పుణ్య, కోయల్ కార్ భారతి, అధికారులు పాల్గొన్నారు.

**- టాప్ర ఆధ్వర్యంలో...**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్లు సొల్లు సునీత, కేసిరెడ్డి లావణ్య,కొండా ప్రశాంతి, అంగన్వాడి టీచర్ కోటోజు జ్యోతి రాణి, బింగి సుజాత లను ఘనంగా టాప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీకట్ల సమ్మయ్య, సందేల వెంకన్న, బింగి కరుణాకర్, వెంకటయ్య, హరికిషన్, వీరస్వామి, బుచ్చిరాజం,రమేష్ కుమార్ పాల్గొన్నారు.

**- పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పిరమిడ్ స్పిరచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తులు పద్మ సాయిశ్రీ, వీణ ప్రణతి, ఏసిపి వాసంశెట్టి మాధవిలు మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని, మహిళా అభ్యున్నతి వల్లనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులను, ప్రముఖ మహిళలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, న్యాయవాది కంకణాల విజయ రెడ్డి, పిరమిడ్ ధ్యాన గురువు చింత అనిల్ కుమార్, తాళ్లపల్లి రమేష్, జేకే ప్రభాకర్, మూగల రాజిరెడ్డి, ధనవర్ష రాజు, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. 29వ వార్డు కౌన్సిలర్ బొరగాల మొగిలి ఆధ్వర్యంలో పలువురు మహిళలకు సన్మానం జరిగింది.



## పెరిగిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

**- సిపిఎం**

**సూర్య, హుజురాబాద్**




పెరిగిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మళ్లీ గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు, కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలు ధరలు పెంచి బిజెపి ప్రభుత్వం ప్రజలపై పెను భారం పడుతుందన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, అలాగే నిత్యవసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలపై భారం మోపి కొద్ది మంది పెట్టుబడిదారులకు మాత్రం లక్షల కోట్ల రూపాయల రాయితీలు కల్పిస్తుందని, దేశభక్తి పేరుతో, ప్రజలపై ధరలు పెంచి భారాలు మోపడమేనా దేశభక్తి నా అని అన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోయి ఆర్థిక అసమానతలు అధికమవుతున్నాయని, ఒకపక్క కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడం, మరోపక్క రైతాంగానికి పెరిగిన ధరలకనుమునంగా ఆదాయం సమకూరకపోవడం, పేద, మధ్య తరగతి కుటుంబాలకు చాలీచాలని ఆర్థిక ఆదాయంతో బతకలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు కదిరే రమేష్, కొంకట చంద్రయ్య, రాచపల్లి శంకర్, ప్రతాప శ్రీనివాస్, రాచపల్లి లింగయ్య, కొంకట మహేష్,అందేసి రవి తదితరులు పాల్గొన్నారు.

## "మహిళలను" ఘనంగా "సన్మానించిన" పాలకవర్గం

**- తడి పొడి చెత్తను సేకరణపై అవగాహన**

**- కొక్కెరకుంట సర్పంచ్ "జాడి శారద"**

**సూర్య రామడుగు**






గ్రామంలో ప్రతి ఇంటిలో తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని గ్రామ సర్పంచ్ జాడి శారద అన్నారు. ఆదివారం రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్త సేకరణపై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్క మహిళ గ్రామ అభివృద్ధి పరిశుభ్రత భాగస్వాములు కావాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని కోరారు.గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసే విధానాలు అధికారులు సిబ్బంది పాలకవర్గ సభ్యు



లతో కలిసి అవగాహన కల్పించారు.అనంతరం చెత్తను కాంపోస్టేరుగా మార్చే విధానాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామ మహిళసర్పంచ్ జాడి శారదను పాలకవర్గం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాడి శారద బుచ్చిబాబు ఉప సర్పంచ్ వేముల కుమార్ వార్డు సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## తడి పొడి చెత్తను సేకరణ మహిళలతోనే సాధ్యం...

**- షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ**

**సూర్య రామడుగు**



ప్రతి ఇంటిలో తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి తరలించడం మహిళలతోనే సాధ్యమని షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ అన్నారు.రామడుగు మండలంషానగర్ గ్రామంలో ఆదివారం మహిళా దినోత్సవం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ప్రతి ఒక్క మహిళ గ్రామ అభివృద్ధి పరిశుభ్రత భాగస్వాములు కావాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని కోరారు.గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసే విధానాలు అధికారులు సిబ్బంది పాలకవర్గ సభ్యులతో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం చెత్తను కాంపోస్టేరుగా మార్చే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్ ఉపసర్పంచ్ చిరుత అంజయ్య కార్యదర్శి పోన్నం మధుసూదన్ వార్డు సభ్యులు పర్లపెల్లి సురేష్ పర్లపల్లి పుష్పలత శంకర్ మీనుకుల తిరుపతి వరాల రమేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మహిళకు ఉచిత అంత్యక్రియలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. నగరంలోని 7వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న వీర బ్రహ్మేంద్ర స్వామి అనాథ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న జినుకుల మల్లికాంబ అనే అనాథ మహిళ మృతి చెందగా, ఆమెకు ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించాలని డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ మేయర్‌ను కోరారు. వెంటనే స్పందించిన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ తరఫున ఉచిత అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే నగరంలోని అనాథాశ్రమాల్లో ఎవరైనా అనాథలు మృతి చెందితే వారికి ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించాలని మేయర్ సూచించారు. ఈ చర్య నగర ప్రజల ప్రశంసలను అందుకుంటోంది. ఇదే సమయంలో పేదలకు ఉద్దేశించిన "ఒక రూపాయి అంత్యక్రియల సేవ" పథకాన్ని కూడా పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం రోజున నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల కొమురయ్య, ఉపాధ్యక్షులు గుర్రాల సత్యనారాయణ రెడ్డి, గన్ను దేవేందర్ రెడ్డి, రామగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గన్ను లింగారెడ్డి, కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, కోశాధికారి గర్రెపెల్లి సంజీవ్, సహాయ కార్యదర్శులు బండారి శంకర్,తౌటు మల్లేశం, కట్ల సంపత్, సంయుక్త కార్యదర్శులు తౌటు లచ్చయ్య, దుర్గం గంగాధర్, గుండ రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటీసిలు గ్యాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రదీప్ కుటుంబాన్ని పరమార్శించిన మాల మహానాడు నాయకులు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన చిలక ప్రదీప్ కుమార్ ఈనెల ఆరవ తేదీన చాకుంటా ఎక్స్ రోడ్ వద్ద జరిగిన యాక్సిడెంట్లో మరణించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు రుక్మాపూర్ లో ఉన్న ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలియజేస్తూ, ప్రదీప్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జిల్లాఅధ్యక్షుడు కాడ శంకర్, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కునమల్ల చంద్రయ్య, ఏలుగు ఎల్లయ్య, సంబోజి రాజేష్, కట్టెకోల లక్ష్మణ్ , రాజు, మేకల శీను తదితరులు పాల్గొన్నారు.

### కీ.శేలు ఆకు మడుపుల రజనీకాంత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

# స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం

**- ట్రస్ట్ చైర్మన్ ఆకుమడుపుల నరేంద్ర స్వరూప్**

**సూర్య, తిమ్మాపూర్**



కీ.శే.లు ఆకుమడుపుల రజనీకాంత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ట్రస్ట్ చైర్మన్ ఆకుమడుపుల నరేంద్ర స్వరూప్ తెలిపారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ (ఎల్ఎండి కాలనీ) లో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల కోసం ఆదివారం రోజున కీ.శే.లు ఆకుమడుపుల రజనీకాంత్ సేవా ట్రస్ట్ 8 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సేవా ట్రస్టు చైర్మన్ ఆకు మడుపుల నరేంద్ర స్వరూప్, హనుమంతు, కల్లూరి సోమనాదంలు మాట్లాడుతూ ఆకుమడుపుల రజనీకాంత్ జీవించి ఉన్న కాలంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల కోసం తన వంతు చేయుతనిచ్చారన్నారు. ఆపదల్లో, కష్టాల్లో ఉన్న ఎంతోమంది అభాగ్యులను, నిస్సహాయులను ఆదుకోవడానికి రజినీకాంత్ తగిన సహాయ సహకారాలు అందించారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. చిన్న వయసులో రజినీకాంత్ అకాల మరణం చెందడం బాధాకరమని, ఆయన మా కుటుంబం మధ్య లేకపోవడం ఎంతో వేదన కలిగిస్తుందన్నారు. రజినీకాంత్ జీవితం చెరిగిపోని జ్ఞాపకం లాంటిదని, అందుకే ఆయన సేవ గుణం కొనసాగించాలనే ఆశయంతో, స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలనే సంకల్పంతో ట్రస్టును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వ ర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ప్రోగ్రాం అనంతరం ట్రస్టు సభ్యులు విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆకుమడుపుల శ్రీనివాస్, ఆకుమడుపుల సంధ్యారాణి-రజనీకాంత్, కొట్టాల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ సోమనాదం కల్లూరి, టీఎన్జీవో నేతలు అంబటి నాగరాజు, పోలు కిషన్, మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి అంజిరెడ్డి, వార్డు సభ్యులు పొన్నాల తిరుపతి, మహిళా వార్డు సభ్యులు, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలే సమాజానికి బలం

**- మామిడి అనిల్ కుమార్**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతరాజ తీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమను తాము సబలలని నిరూపించుకుంటున్నారని కొనియాడారు. కుటుంబ బాధ్యతలతో పాటు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మహిళలు చూపుతున్న ప్రతిభ అమోఘమని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని పిలుపునిచ్చారు. అనంతరం, గ్రామంలో విశేష సేవలు అందిస్తున్న మహిళా ప్రజాప్రతినిధులను, మహిళా అధికారులను అనిల్ కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెత్తుల స్వరూప,ఉప సర్పంచ్ నీలం కళావతి, పంచాయతీ కార్యదర్శి మంచికట్ల శారద, అంగన్వాడీ టీచర్ పాశం సరోజన, సిఎ కాముని శారద, విఓ అధ్యక్షురాలు,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి మంజుల, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతంపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గంలోని మహిళా ప్రజా ప్రతినిధులను శాలువాలతో సన్మానించి సత్కరించారు.అనంతరం సర్పంచ్ బక్కతట్ల లక్ష్మీ రవీందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చ్ 8న జరుపుకోవడం జరుగుతుందని, ఈరోజు మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించే రోజు అని, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళా సాధికారతను చాటడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ మహిళా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. నేటి తరంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, సమాజ సేవతోపాటు గ్రామ అభివృద్ధిలో కూడా మహిళా ప్రజా ప్రతినిధులు తుమదైన శైలితో గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కతట్ల లక్ష్మీ రవీందర్, ఉప సర్పంచ్ పిట్టల రాజు, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ లక్ష్మయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య, ఓదెల**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ స్టేషన్లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీసు సిబ్బందిని ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ సిబ్బందిని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ శాలువాలతో సత్కరించారు. సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కఠిన పరిస్థితుల్లో కూడా మహిళా పోలీసులు ధైర్యంగా విధులు నిర్వర్తిస్తూ శాఖకు మంచి పేరు తీసుకొస్తున్నారని ప్రశంసించారు. అలాగే మహిళా సిబ్బంది విధుల్లో ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని అభినందించారు. "పోలీస్ శాఖలో మహిళల పాత్ర ఎంతో విలక్షణం. మహిళా పోలీసుల కష్టశ్రేయ స్సుతోనే నేడు మహిళల భద్రత, చట్టాల పరిరక్షణ మరింత బలపడుతోంది" అన్నారు. మహిళల సేవా భావం, నిబద్ధత, కర్తవ్యనిష్ఠను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. మహిళా సిబ్బంది సేవలను గుర్తించే భావంతోనే ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా పోలీసు సిబ్బంది రజిత, సుష్మిత,ధనలక్ష్మి పోలీసు సిబ్బంది ఏ ఎస్ఐ కిషన్, శంకర్, రాజేందర్, రాజు, శివ శంకర్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య తీర్చిన కార్పొరేటర్

**- మల్కాపూర్‌లో సింగిల్ డిటిఆర్ ప్రారంభం**



**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 16డివిజన్ మల్కాపూర్ లో విద్యుత్ సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ కాంతల జగన్ రెడ్డి ప్రత్యేక కృషి చేశారు. అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా విద్యుత్ సమస్య పరిష్కారానికి సింగిల్ డిటిఆర్ ను ఏర్పాటు చేయించారు. ఆదివారం డిటిఆర్ ను ప్రారంభించి విద్యుత్ సేవలను వినియోగంలోకి తెచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్య పరిష్కారానికి చేసిన కార్పొరేటర్‌ను డివిజన్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ ఈశ్వర్ గౌడ్ కోటోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకల

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సభ్యులు మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ వాణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళా సాధికారితకు విద్య ఎంతో కీలకమన్నారు.జిల్లా కలెక్టరెట్ లో అదనపు కలెక్టర్ బి ఎస్ లత ను అరుణ, సభ్యులు కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందించారు..ఈ సందర్భంగారామకృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో నారాయణ,సతీష్ కుమార్, రాజు, భాగ్య, విజయ, లక్ష్మి, గీత, రజిత, సాకేతా, మల్లేశం, మమత, జల, సుజన, లావణ్య, లయాప్రియ, గంగభవాని, సతీష్, లహరి, మరియా, ఇంద్రజ, శ్రావణి, స్వప్న, పద్మ, శాంత, మంజుల, లత లాస్యప్రియ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలదే ముందంజ

**- మహిళల సేవలకు అభినందనలు**

**- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తొగరు శ్రీనివాస్**

**- మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు శాలువాలతో ఘన సన్మానం**

**సూర్య, జూలపల్లి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మహిళల సేవలను కొనియాడుతూ పెద్దాపూర్ సర్పంచ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గ్రామానికి చెందిన మహిళా ఉద్యోగులు,మహిళా ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు తమ తమ విధుల్లో అంకితభావంతో పని చేస్తూ సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల కృషి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనుకయ్య, పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్, వార్డు సభ్యులు నల్ల లావణ్య, రంగు చంద్రకళ,తీగల అశోక్, బుర్ర పద్మ, షాహీన బేగం,సంకెండ్ల శోభ, కళ్లేపల్లి స్వామి, కళ్లేపల్లి మహేందర్ పాల్గొన్నారు.

## "నేరెళ్ల శారద"ను సన్మానించిన పాలకవర్గం

**- మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి**

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**సూర్య, రామడుగు**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రామడుగు మండలం వెదిర గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ఆంజనేయుల దంపతులను పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగారాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకల్లో స్వగ్రామమైన వెదిర లో పాలకవర్గం సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శనగరపు అంజని కుమార్ ఉపసర్పంచ్ దుద్యాల రాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి మీసా మల్లికార్జున్ ఏపీఎం జ్యోతి వార్డు సభ్యులు కోడి ముంజ సుజాత ర్యాకశీ స్వప్న శనగరపు భూమయ్య శనిగరపు అర్జున్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.